

18న వినాయక చవితి

నవతెలంగాణ -బాలానగర్

ఈనెల 18వ తేదీన జరిగే వినాయక చవితి పండుగకు సందర్భంగా పూజలాందుకోవడానికి సిద్ధంగా ఉన్న గణనాథులు ఒక్కొక్క వినాయకునికి మూడు వేల నుండి 16 వేల రూపాయల చొప్పున విగ్రహిస్తున్నారు. బాలానగర్ సంత బజారు వద్ద రైల్వే స్టేషన్ రోడ్ లో తయారుచేసిన వినాయకులను కొనుగోలుదారులు తమకు నచ్చిన వినాయకులను కొనుగోలు చేయడానికి అడ్వాన్స్ ఇచ్చి వెళు న్నారు .తయారు చేసే పిట్టల శంకర్ ఇప్పటికే 70శాతం కొనుగోలు చేశారని ఇంకా 30శాతం ఉన్నాయని తెలిపారు.

నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
శుక్రవారం | సెప్టెంబర్ 15, 2023 | www.navatelangana.com

ఇంజనీర్ లేనిదే.. అభివృద్ధే లేదు

-నేడే ఇంజనీర్స్ డే.

నవతెలంగాణ- నర్వ


ఇంజనీర్ లేనిదే.. అభివృద్ధే లేదు. తమ మేధోశక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజనీర్లదే. ముఖ్యంగా నదులకు ఆనకట్టలు నిర్మించి దేశ ఆర్థికాభివృద్ధికి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించిన ఘనత మోక్షగుండం విశ్వేశ్వరయ్యకే దక్కుతుందని రాయి కోడ్ ఇంజినీర్ యం.విజయ్ కుమార్ అన్నారు. ఆయన తన ఆలోచనలకు దార్శనికతను జోడించి బీడు భూములను సైతం సస్యశ్యామలం చేశారు. ఇంజనీరుగా, దార్శనికుడిగా, విద్యాప్రదాతగా, నిపుణుడిగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య తమ ప్రత్యేకతను చాటారు. సెప్టెంబరు 15న ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకుని ఆయన్ని ఒక్కసారైనా స్మరించుకోవల్సిందే. సమయపాలన, నిబద్ధత, అంకితభావానికి మారు పేరైన మోక్షగుండం విశ్వేశ్వరయ్య నేటి యువతకు ఓ ప్రేరణ. ఆయన జ్ఞాపకార్థం నేడు దేశమంతా ఇంజనీర్స్‌డేను ఘనంగా నిర్వహించుకుంటోంది.

వలసల జిల్లాకు వరం...

పాలమూరు ప్రాజెక్టు

- కృష్ణ నీళ్లతో తడవనున్న బీల్లు
- ప్రారంభానికి సిద్ధమైన నార్లాపూర్ పంప్ హౌస్
- ఇంకా పూర్తికాని కెనాల్ స్ట్రక్చర్ నిర్మాణ పనులు
- రేపు ముఖ్యమంత్రి చేతుల మీదగా జాతికి అంకితం చేయనున్న ప్రాజెక్టు
- భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి

వలసల జిల్లాకు వరం పాలమూరు ఎత్తిపోతల పథకం. జిల్లా ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టు అనేక ఆటుపోట్లను ఎదుర్కొని కోర్టు వివాదాలను అధిగమించి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధమయింది. ఆసియాలోనే అతి పెద్దదైన నార్లాపూర్ పంపు హౌస్ ద్వారా పాలమూరు సాగుభూములకు నీళ్లు అంద నున్నాయి. 90 టీఎంసీల నీటిని మళ్లించడానికి చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించడం ద్వారా జిల్లా భూములకు మహర్దశ వచ్చినట్లేనని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎత్తిపోతల పథకంలో భాగంగా కెనాల్ స్ట్రక్చర్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరగాల్సి ఉంది.



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వర్షాకాలం మీదనే ఆధారపడి సాగు చేసుకుంటున్నాం సాగునీరు వచ్చే మహర్దశ వచ్చేసింది. ఎన్నో సంవత్సరాల కళ నెరవేర నుంది. పాలమూరు ప్రాజెక్టు ఆరు దశల్లో ఆరు జలాశయాలు పంపు హౌస్ ల నిర్మాణం పూర్తయింది. 18 ప్యాకేజీలుగా నార్లాపూర్ నుండి ఏదుల వట్టెం కరువేనా ఉదండాపూర్ లక్ష్మీదేవి పల్లి పూ ర్తి చేయాల్సి ఉంది. వివిధ కారణాల చేత లక్ష్మీదేవి పల్లి తప్ప మిగతా అన్ని పూర్తి చేశారు. ఈ ప్రాజెక్టు పనులు ఎక్కువ భాగం మెగా కంపెనీ చేస్తోంది. 2015లో మొదలైన ప్రాజెక్టు పనులు అనేక సాంకేతిక సమస్యలను ఎదుర్కొన్నది. ముఖ్యంగా రాజకీయ నాయకుల గ్రహణం పట్టుకున్నది. గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతులు లేవని కొన్ని రోజులు ప్రాజెక్టు పనులు నిలిపేశారు. ఆ తర్వాత కోర్టుకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన వాదనను వినిపించింది. ఎట్టకేలకు నిర్మాణ అనుమతులు పొందింది. శరవేగంగా సిద్ధమవుతోంది. మూడు నెలలుగా ప్రాజెక్ట్ పనులను అవిశ్రాంతంగా కొనసాగిస్తున్నారు. 15 రోజుల క్రితం సీఎం ముఖ్య కార్యదర్శి సందర్శించి పనులను వరి తగ్గిన పూర్తి చేయాలని ప్రాజెక్టు అధికారులను ఆదేశించారు. ఆరంభానికి ఆటంకంగా ఉన్న కీలకమైన పనులు మొదట పూర్తి చేయాలని సమీక్ష సమావేశంలో చెప్పారు. సబ్ స్టేషన్ల నిర్మాణం ట్రాన్స్ఫార్మర్ ల బిగింపు పంపు హౌస్ లతో పాటు చిన్న చిన్న సమస్యలన్నీ పూర్తి చేశారు.

మహబూబ్‌నగర్ రంగారెడ్డి నల్లగొండ వికారాబాద్ జిల్లాలకు సాగు సాగునీరు హైదరాబాదుకు తాగునీరు అందించే బహత్ర పథకం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల. ఈ పథకాన్ని మొదట 35,200 కోట్లతో రూపొందించారు. తరువాత అంచనా వ్యయాన్ని పెంచి 55.086 కోట్లకు పెంచారు. వర్షాకాలంలో వరదలు ఉన్న సమయంలో 60 రోజుల్లో 90 టీఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు ఈ పథకాన్ని రూపొందించాలి. అప్రూచ్ కెనాల్ పొడవు 12.86 కిలోమీటర్లు ఉంటుంది. ఓపెన్ 37.625 కిలోమీటర్లు ఉంటుంది. పందెంకోడి 61.577 కిలోమీటర్లు ఉంటుంది. జలాశయాల కట్టల పొడుగు 74.70 కిలోమీటరులు ఉంటుంది. మొత్తం నీటి నిలువ 67.97 టీఎంసీలు కాగా 34 పంపులు మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆరు జిల్లాలలో 1225 గ్రామాలకు తాగునీరు అందుతుంది. మొత్తం 24724 ఎకరాల సాగుభూమి మునిగే అవకాశం ఉంది.

ఇంకా నిర్మాణంలోనే ప్రాజెక్టు

రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నప్పటికీ ఇది లాంఛనమే. ఇంకా ప్రధాన కాలువలు స్ట్రక్చర్ నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉంది. ఆరో రిజర్వాయర్ ఉద్దండాపూర్ ను పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తే పలు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి.



పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం ప్రారంభోత్సవం



నవతెలంగాణ-గండీడ్

మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో గండీడ్ మండలానికి మంజూరైన పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రొబిషన్అండ్ఎక్సైజ్ ,యువజన క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గురువారం ప్రారంభించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి,గండీడ్ మండల ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి,జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యా నాయక్, సీనియర్ నాయకులు బాలవర్ధన్ రెడ్డి,భీమయ్య, పంచాయతీరాజ్ డిఈ విష్ణు,ఏఈ రాబర్ట్,ముతిన్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబసభ్యులపై కేసు నమోదు

నవతెలంగాణ-గండీడ్

భార్య కుటుంబసభ్యులపై కేసు నమోదు చేసిన ఘటన మండలంలోని వెన్నచెడ్ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వెన్నచెడ్ గ్రామానికి చెందిన దొడ్డే రాజు అదే గ్రామానికి చెందిన మచ్చ జ్యోతిని సంవత్సరం క్రితమే ప్రేమించి వివాహం చేసుకున్నాడు.అప్పటినుంచి జ్యోతి తల్లిదండ్రులు రాజుపై ఏదో ఒక రకంగాతరచూ గొడవ పడుతున్నారు. మంగళవారం సాయంత్రం4 గం.ల సమయంలోతన కుటుంబ సభ్యులతో ఇంట్లో ఉండగా జ్యోతి కుటుంబ సభ్యులైన తండ్రి మచ్చా రాములు, కృష్ణ,అంబమ్మ,పద్మమ్మ, బుగ్గయ్య,ఆంజనేయులు అందరూ కలిసి రాజు సభ్యులపై గొడవ పెట్టుకుని బూతులు తిడుతూ, రాళ్లతో కర్రలతో కొట్టి, గాయపరిచారని, రాజు ఫిర్యాదుతో కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై డి. సురేష్ తెలిపారు

విశిష్ట నాట్య కళా రత్న జాతీయ పురస్కారానికి ఎంపిక

నవతెలంగాణ -మహమ్మదాబాద్

రంగస్థలం తెలుగు పద్య నాటక రంగంలో తెలుగు వెలుగు జాతీయ విశిష్ట నాట్య కళారత్న జాతీయ పుష్కరము 2023 తెలుగు వెలుగు సాహితి వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలుగు భాష దినోత్సవం ఈనెల 17వ తేదీన హైదరాబాద్ జరిగే పురస్కార ప్రదానోత్సవంనికి మహమ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన అలివేలు శ్రీహరి..ఎంపిక అయ్యారు... ఈ పురస్కార ప్రధాన ఉత్సవం ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రదానం చేయబడును తెలిపారు.

శ్రీ వాసవిలో హిందీ దినోత్సవం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి డిగ్రీ, పీజీ కళాశాలలో హిందీ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ అయ్యా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వి. హెచ్. పి అధ్యక్షులు పటోళ్ల లక్ష్మారెడ్డి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో అప్పటి అధికారులకు ఈ దేశ పాలన పాలించే విధానం హిందీ అవసరం ఉండేదని వారు గుర్తు చేశారు. బెయోహార్ రాజేంద్ర సింహ బ్రిటిష్ వారికి హిందీని నేర్పించారని గుర్తు చేశారు. ఆయన ఆయన జన్మదినోత్సవాన్ని హిందీ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశ పాలన విధానాలు అర్థం చేసుకోవడానికి అందరూ హిందీ తప్పక నేర్చుకోవలసిన అవసరం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్, ప్రధానోపాధ్యాయులు కొండస్వామి , కళాశాల ఉపన్యాసకురాలు శానహాజ్ బేగం మాట్లాడుతూ హిందీ యొక్క ఫోటో పూర్వకరాలు దేశ సంగ్రామ పోరాటంలో హిందీ యొక్క పాత్ర గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థుల సమక్షంలో కేకు కట్ చేసి హిందీ దినోత్సవం శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

బీఆర్ఎస్‌లోకి చోక్కంపేట్ ఉప సర్పంచ్ నిలమ్మ చేరిక



నవతెలంగాణ- రాజాపూర్

అభిమన్యురెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరిన నీలమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరిన రాజాపూర్ మండల చొక్కంపేట గ్రామ ఉపసర్పంచ్ బోయ నీలమ్మ గురువారం తిరిగి బీఆర్ఎస్ పార్టీ యువ నేత చించోడు అభిమన్యు రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితిలో చేరారు. పార్టీలో చేరిన నీలమ్మకు పార్టీ కండువా వేసి అభిమన్యు రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చించోడు అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ.. జడ్చర్ల శాసనసభ్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి, ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏ పార్టీ, ఏ ప్రభుత్వం చేయదని, ప్రతిపక్ష పార్టీల నాయకులు మభ్యపెట్టి పార్టీలోకి చేర్చుకున్నా తిరిగి వారు బీఆర్ఎస్ పార్టీలో చేరడం ఖాయమని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో విజయఢంకా మోగిస్తారని, రాష్ట్రంలో సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ సాధించి ప్రతిపక్ష పార్టీలకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో చొక్కంపేట గ్రామ సర్పంచ్ మంచాల కృష్ణయ్య, నాయకులు అజీమ్, మంచాల జ్యోతి, మంచాల నర్సింలు, మంచాల మల్లేష్, శాంతయ్య తదితరులు ఉన్నారు.

హక్కుల కోసం నడుం బిగించిన 'ఐలమ్మ'

నవతెలంగాణ - మహబూబ్ నగర్



రజాకార్లు అరాచకాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల హక్కుల కోసం నడుం బిగించి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని సీపీఐ(ఎం) నాయకులు రాజ్ కుమార్ అన్నారు. గురు వారం జిల్లా కేంద్రంలో మున్సిపల్ అడ్డాల, సి డబ్ల్యూ సి గోదాం దగ్గర వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి 17 వరకు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల భాగంగా సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగించిన ఈ పోరాటం 1946 నుంచి5 సంవత్సరాల పాటు సాగిన ఈ పోరాట ఫలితంగా వీర గ్రామాలలో లక్షల భూములను భూస్వాముల నుండి భూములు లాక్కొని సాధారణమైన ప్రజానీకానికి భూమి లబ్ధి చేరిందన్నారు. పోరాటం 1946లో ఐలమ్మ పంటను దోచుకోవడానికి జమీందారులు విసునూరు రాజేంద్ర రామచంద్ర రెడ్డి గుండాలను పంపించారని తెలిపారు. రెడ్డి నర్సిరెడ్డి నాయకత్వంలో ఆంధ్ర మహాసభ బృందం ఐలమ్మకు అండగా నిలిచిందన్నారు. భూస్వామి గుండాలను తరిమి వేసిందన్నారు కార్యక్రమంలో డబ్ల్యూ సి హమాలీ యూనియన్ నాయకులు కృష్ణయ్య, కేశవులు, కేశన్న ,భగవంతు దస్తయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు, వెంకటేశం, శివ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను జయప్రదం చేయండి : ఎంపీపీ



నవ తెలంగాణ- మిడ్జిల్

ఈ నెల 16న పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుంచి తరలివచ్చి జయప్రదం చేయాలని ఎంపీపీ బరిగెల సుదర్శన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు,జిల్లా నాయకులు బాలు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీ ఛాంబర్ లో ఏర్పాటుచేసిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో వారు మాట్లాడారు.. కొల్లాపూర్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు రైతులు యువకులు కార్యకర్తలను తీసుకొచ్చే బాధ్యత సర్పంచులు, ఎంపీటీసీలదేనని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో జడ్చర్ల నియోజక వర్గం లోని అన్ని గ్రామాలు సస్యశ్యామలంగా పచ్చని పొలాలు పాడిపంటలు కనిపిస్తాయన్నారు.పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసినందుకు ప్రతిపక్షాలకు ఏం చెప్పాలో తెలియక విమర్శలకు దిగుతున్నారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు జంగారెడ్డి, రమేష్ నాయక్ సర్పంచ్ భాస్కర్ నాయక్, ఉప సర్పంచ్ తిరుపతి నాయక్, జిల్లా నాయకులు శ్రీనివాస్, నాయకులు చెన్నారవి కుమార్,సోషల్ మీడియా అధ్యక్షుడు భీమ్‌రాజ్, మల్లేష్ ముదిరాజ్ ,సెల్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ పవర్,మాత్యనాయక్, సురేష్ బరిగెల,ఆనంద్ కుమార్, టౌన్ అధ్యక్షుడు ఎదుల జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డు లబ్ధిదారులు ఈకేవైసీ తప్పనిసరి

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క లబ్ధిదారులు రేషన్ కార్డ్ ఆధార్ కార్డుతో ఈ కేవైసీ అనుసంధానంచేసుకోవాలని తహసీల్దార్ నాగలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆధార్ కార్డు రేషన్ కార్డులో ఉన్న పేరుతో ఈకేవైసీ చేసుకోకపోతే తమ పేరుపై వస్తున్నా బియ్యం నిలిచిపోయే అవకాశం ఉందని,తప్పకుండా ప్రతి ఒక్కరు తమ దగ్గరలో ఉన్న రేషన్ షాప్ కి వెళ్లి మీ యొక్క వేలిముద్ర లేక ఐరిష్ తో ఆధార్ అనుసంధానం చేసుకోవాలని తెలిపారు.ఏదైనా సందేహం ఉంటే,స్థానిక రేషన్ డీలర్లను సంప్రదించాలని తహసీల్దార్ తెలిపారు.

ప్రతి విద్యార్థి క్రీడలలో రాణించాలి : ఎంపీపీ

నవ తెలంగాణ- మిడ్జిల్

ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలో రాణించాలని గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో మండలంలోని అన్ని పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక సర్పంచ్ రాధిక వెంక రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల నైపుణ్యతను వెలికి తీయడానికే ప్రభుత్వం మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు క్రీడల ద్వారా శారీర త్వానికి దోహదపడుతాయని తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో మండల నుండి మొదటి స్థానంలో నిలవాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా రాష్ట్ర స్థాయిలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు పాఠశాలకు అధ్యాపకులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు . అనంతరం మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు, అంతకుముందుకు ఈదుల బాయి తాండకు చెందిన గిరిజన మహిళకు రైతు ఇన్సూరెన్స్ ఐదు లక్షల రూపాయల చెక్కును సర్పంచి భాస్కర్ నాయక్ తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ ,ఎంపీటీసీ గౌస్, ఎంపిడిఓ సాయి లక్ష్మీ, ఎంపీఓ అనురాధ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల వాలిబాల్ మండల స్థాయి క్రీడలు

నవ తెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో గల ఏకలవ్య గురుకుల పాఠశాలలో నిర్వహించిన అండర్ 13 నుండి 17 వయసుగల విద్యార్థిని విద్యార్థులకు రెండు రోజులపాటు నిర్వహించారు. కబడ్డీ,కోకో, వాలీబాల్ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల పాఠశాల ప్రిన్సిపాల్ బహుమతులు ప్రధానం చేశారు.



పిల్లలు సెల్ ఫోన్ నుంచి దూరంగా ఉండేలా చూడాలి

- పిల్లలలో ఉన్న సహజసిద్ధమైన నైపుణ్యాన్ని వెలికితీయాలి
- మొబైల్ గేమ్స్ కంటే ఆట పాటలు మిన్న
- పిల్లలమర్రి బాలోత్సవ్ లో మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పిల్లలు సెల్ ఫోన్లకు దూరంగా ఉండేలా చూడాలని... మొబైల్ గేమ్స్ కంటే ఆటపాటలతో పిల్లలు మరింత చురుగ్గా తయారవుతారని రాష్ట్ర ఎక్సైజ్ ,క్రీడలు, సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అప్పన్నపల్లి, బృందావన్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పిల్లలమర్రి బాలోత్సవ్ కార్యక్రమానికి మంత్రి ప్రారంభించారు. మంత్రి మాట్లా డుతూ... విద్యార్థులు మట్టిలో మణిక్యాలని అన్నారు. తల్లిదండ్రులు చిన్నారుల మనోభావాలను అర్థం చేసుకొని చదువుతోపాటు ఆటపాటల్లోనూ ప్రోత్సహించా లన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని శిల్పారా మాన్ని చిన్నారుల భూతల స్వర్గంగా తీర్చి దిద్దామని మంత్రి తెలిపారు. త్వరలో శిల్పారామం కిడ్స్ గేమ్ జోన్ పనులు ప్రారంభిస్తామని అన్నారు. నక్లెస్ రోడ్ ట్యాంక్ బండ్, ఐలాండ్, సస్పెన్షన్ బ్రిడ్జ్ ను అద్భుత పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. చిన్నారుల కోసం ఇక్కడ ప్రత్యేకంగా వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చిన్నారుల కోసం ఏర్పాటుచేసిన పిల్లలమర్రి బాలోత్సవ్ చక్కని కార్యక్రమం అని మంత్రి కితాబునిచ్చారు.జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, డీసీసీబీ ఇంచార్జీ చైర్మన్ కే వెంకటయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకుపల్లి రాజేశ్వర్, బాలోత్సవ్ కమిటీ చైర్మన్, పీపీ బెక్కెం జనార్దన్, ప్రధాన కార్యదర్శి డా ప్రతిభ, రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్, కౌన్సిలర్ వనజ, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు జగపతిరావ్, దోమ పరమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఉదండాపూర్, వల్లూర్ గ్రామాల ప్రజలను ఆదుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- జడ్చర్ల

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో నిర్వాసితులైన ఉదండాపూర్ వల్లూర్ గ్రామాల ప్రజలను ఆదుకోవాలనీ సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి కాకముందే సెప్టెంబర్ 16 న ట్రయల్ రన్ ప్రారంభించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కొల్లాపూర్ ప్రోగ్రాం నిర్ణయించారు దానిని హట్టహాసంగా చేయాలని టిఆర్ఎస్ పార్టీ మంత్రులు పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యే లు సన్నాహాలు ప్రారంభించారు.ఈ ప్రాజెక్టు పరిధిలోని ఉదండాపూర్ రిజర్వాయర్లో ముంపుకు గురవుతున్న ఉదండాపూర్ వల్లూరు గ్రామాల ప్రజలన సీపీఐ(ఎం) జిల్లా బృందం గురువారం ప్రత్యక్షంగా కలిసి సమస్యలను తెలుసుకున్నారు. ఉదండాపూర్ 1140, కుటుంబాలు, వల్లూర్ 780 చిన్న కుంట తండా 54 రేగడి గట్టు తాండ 86 తుమ్మలకుంట తండా 130 మొత్తంగా 2190 కుటుంబాలుగా ప్రభుత్వ లెక్క ప్రకారం తేలిందన్నారు. ఉదండాపూర్ ప్రాజెక్టు పనులు వేగవంతంగా నడుస్తున్నవి కానీ ఉదండాపూర్ వల్లూర్ గ్రామాల మరియు తండాల ప్రజలకు ప్రత్యామ్నాయంగా ఇళ్లస్థలాలకై చేపట్టిన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నయన్నారు. ప్రాజెక్టులో నిర్వాసితులైన గ్రామాల ప్రజల ఇండ్లకు ఎంత పరిహారం ఇస్తామని లెక్కలు కట్టారు. కానీ ఆ లెక్క ప్రకారం ప్రజలకు ఎప్పుడు డబ్బులు చెల్లిస్తారు చెప్పే నాథుడే కరువయ్యాడని తెలిపారు. విసిగి వేసారిన కొందరు కోర్టులకు వెళ్లారు. పరిహారం నిర్ణయించడంలో కూడా సరైన న్యాయం జరగలేదని గ్రామ ప్రజలు సీపీఐ(ఎం) బృందానికి విన్నవించుకున్నారు. ఇండ్లు పక్కా ఇండ్లు అయిన పరిహారం ఇస్తామన్న డబ్బు నామమాత్రంగా ఉందని ప్రజలు ఆ యొక్క బృందానికి తెలిపారు ఉదండాపూర్ వల్లూర్ గ్రామంలో కలియతిరిగి ప్రజలతో ఆయా కూడలిలో ఉన్న దేవాలయం దగ్గర చర్చ చేశారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే తక్షణం నిర్వాసితుల ఇండ్లకు ఇవ్వాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలని వారికి కేటాయించిన ఇంటి స్థలం వారికి చూపించడమే కాకుండా వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు. జిల్లా నాయకులు కిల్లె గోపాల్. దీప్లా నాయక్, జగన్, తెలుగు సత్తయ్య, బాగి కృష్ణయ్య, మాణిక్యం, శంకర్,కృష్ణ, ఉదండాపూర్ వల్లూర్ భూ నిర్వాసితులు గోపాల్, శ్రీనివాసులు, శ్రీరాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



'అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి'





జడ్చర్ల: అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగుల సమ్మె సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక జడ్చర్ల ఎంపీడీవో కార్యాలయం ముందు ఐదు మండలాల అంగన్వాడీ టీచర్లు, సహాయకులు పెద్ద ఎత్తున జడ్చర్ల కు రావడం జరిగింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి భారీ ప్రదర్శన ర్యాలీ చేస్తూ సీడీపీఓ ఆఫీస్ ముట్టడించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు,సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, తెలుగు సత్తయ్య,దీప్లానాయక్ మాట్లాడు తూ గత నాలుగు రోజుల నుంచి సమ్మె చేస్తున్న అధికారులకుగాని ప్రభుత్వానికి గాని ఏ లాంటి చీమకుట్టినట్లు లేదన్నారు. అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టి భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ అధికారుల వేధింపులు ఆపాలన్నారు.ఈ కార్యక్రమంలో జగన్, భాగీ కృష్ణయ్య, ప్రభావతి ,రాజ్యలక్ష్మి, మహేశ్వరి, కవిత, మైముదా పద్మ, లక్ష్మీ , తిరుపతమ్మ, రాణి, పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 4వ రోజు చేరిన సందర్భంగా అంగన్వాడిలా ప్రాజెక్టు ఆఫీసులో ముట్టడి విజయవంతంగా జరిగిందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. గురువారం జడ్చర్ల, దేవరకద్ర ప్రాజెక్ట్ ఆఫీసుల ముందు వందలాదిమంది అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు భారీ సంఖ్యలో ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సరోజా ,పుష్పలత మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని జీతాలు పెంచుతామని, ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానము అమలు చేయకపోవడం వలన సమ్మెబాట పట్టామని వారు తెలిపారు.పోయేకాలం దగ్గరకు వచ్చినప్పుడు విపరీత బుద్ధులు పుట్టినట్లుగా కేసీఆర్ నిరంకుశంగా నియంతృత్వంగా అధికారులను అడ్డుపెట్టుకొని సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ఒకవైపున, రెండోవైపున సమ్మె చేయని సంఘాలతో అధికార పార్టీ అనుబంధ సంఘాలతో చర్చలు జరిపి.ఏ విషయాన్ని క్లారిటీ చేయకపోవడం దారుణమని విమర్శించారు.సిడిపిఓ రూరల్ శాంతి రేఖ, దేవరకద్ర సిడిపిఓ సైలజ శ్రీ గారి వేధింపుల వల్ల ఎవరికైనా ఏదైనా హామీ జరిగినచో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టవలసి ఉంటుందని వారు హెచ్చరించారు. సిడిపిఓలు హద్దులు దాటి ప్రవర్తించరాదని తన అధికారాలను అనవసర విషయాల్లో ఉపయోగించరాదని, సమ్మెలో ఉన్న కార్మికులకు ఫోన్లు చేసి బెదిరించరాదన్నారు. సమ్మె చేసిన వారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరించడం ఉపసంహరించుకోవాలని వారిని హెచ్చరించారు.

మండల అభివృద్ధికి కృషి చేస్తా :ఎమ్మెల్యే

నవతెలంగాణ- వీపనగండ్ల



మండల అభివృద్ధికి కృషి చేస్తానని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని వీపనగండ్ల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో వీపనగండ్ల ఎంపీటీసీ, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండు వాలు కప్పుకొని పార్టీల్లో పలువురిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చేర్చు కున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఆ గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరు చేయించి రోడ్లు వేయిం చారు. మండలం అభివృద్ధి కోసం కృషి చేస్తానని మండలానికి సబ్ డివిజన్ వచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, నాయకులు, ఎద్దుల సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పాల్గొన్నారు.

50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక

బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వైయస్, వెంకటయ్య తోపాటు, వార్డు మెంబర్స్, ట్రాక్టర్ డ్రైవర్స్ 50 మంది కొల్లాపూర్ లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో చేరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదాల, బీరయ్య యాదవ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం ,కృష్ణయ్య యాదవ్, నాయకులు వెంకటరెడ్డి పాల్గొన్నారు

షిర్డి సాయి దేవాలయంలో అన్నదానం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని షిర్డి సాయి దేవాలయం నందు శ్రావణమాసం సందర్భంగా ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. అందులో భాగంగా గురువారం నంచర్ల అన్నపూర్ణ శివరాజు, బిలకంటి జయశ్రీ పరమేష్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి ప్రభాకర్ రావు ,వనిత క్లబ్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం ఎస్ఎఫ్ఐ (స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) విద్యార్థుల సంఘం పరిశీలించింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి కే రాఘవ మాట్లాడుతూ.. పాఠశాలలో ఫిజికల్ సైన్స్, హిందీ, బయాలజీ, ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని దీనితో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని కావున సంబంధిత అధికారుల స్పందించి ఖాళీలు భర్తీ చేయాలని కోరారు, అనంతరం పాఠశాల నూతన ఎస్ఎఫ్ఐ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఇందు, కార్యదర్శిగా రామ్ చరణ్, ఉపాధ్యక్షులుగా ఐశ్వర్య, తిరుమలేష్, సహయ కార్యదర్శిగా సలీం ,గణేష్, కమిటీ సభ్యులుగా నందిని ,గాయత్రి, కళ్యాణి ,శివాజీ ఉన్నారు.

విద్యార్థుల మెదళ్లలో మత విషం నింపుతున్న బిజెపి

వనపర్తి : బిజెపి ప్రభుత్వం విద్యార్థుల మెదడులలో మత విషయం నింపే కుట్ర చేస్తున్నదని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్ ,వనపర్తి డివిజన్ కార్యదర్శి వంశీ విమర్శించారు. వనపర్తి సిపిఐ కార్యాలయంలో గురువారం ఏఐఎస్ఎఫ్ 30వ జాతీయ మహాసభల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.విద్య కాషాయీకరణ, కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణకు పాల్పడుతోందని, విద్యలో జ్యోతిష్యం లాంటివి ప్రవేశపెడుతూ సైంటిఫిక్ ఆలోచన విధానాన్ని దెబ్బతీసే విధంగా డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యాంశాల్లో ఎత్తివేసిందని విమర్శించారు .భగత్ సింగ్ అంబేద్కర్, పూలే ,నారాయణ గురు, పెరియార్ రామస్వామి వంటి వారి ఆలోచనలను తుడిచిపెట్టే ప్రయత్నం చేస్తోందని, బ్రిటిష్కు తొత్తుగా మారిన సావర్కర్ ఆలోచనలను రుద్దే ప్రయత్నం చేస్తుందన్నారు. నాయకులు ప్రకాశ్, ప్రసాదు ,విజయ్, భాను, సాగర్, మోహన్, అభిరామ్, కిరణ్ ,సందీప్ సూర్య పాల్గొన్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలి

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ముఖ్య సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూల్బీ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రహమాన్ సోఫీ గురువారం డిమాండ్ చేశారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో గురువారం జిల్లా ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల ముఖ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు హాజరై మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రిటేడ్ ఉద్యోగులకు ఆర్టీసీ సంస్థ కల్పిస్తున్న ఆసరా పెన్షన్ వైట్ రేషన్ కార్డు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుని ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా రిటైర్డ్ ఆర్టిసి కార్యవర్గం అధ్యక్షునిగా చిట్టి బాబు కార్యదర్శిగా సాయిబాబా ముఖ్య సలహాదారుగా బి ప్రభాకర్ కోశాధికారిగా ఎం జంగయ్య సహాయకార్యదర్శిగా ఎన్ శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులులను ఎన్నుకున్నారు కార్యక్రమంలో సత్తన్న బుసిరెడ్డి రెహమాన్ రామచంద్రయ్య గౌడ్ నాగన్న గౌడ్, పాల్గొన్నారు.

వడ్డీతో సహా రుణమాఫీ చేయాలి

- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

2018లో రుణమాఫీ ప్రకటన చేసి అమలు చేయకపోవడం వల్ల వడ్డీ రెట్టింపు అయిందని అందుకే వడ్డీతో సహా రుణమాఫీ చేయాల్సిందేనని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు డిమాండ్ చేశారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఇప్పటివరకు 40 శాతం మాత్రమే పూర్తి అయ్యాయని ఆయన అన్నారు. పూర్తికాని ప్రాజెక్టును అధికారిక లాంచనాలతో ఎలా ప్రారంభిస్తారని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ సీఎం అయిన తర్వాత రాజ్యాంగాన్ని అపహాస్యం పాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ నియంతల ప్రవర్తిస్తున్న మీకు మూడోసారి ఓట్లను అడిగే హక్కు లేదని ఆయన అన్నారు. మోసాలు దగాలు కుట్రలు అవినీతి అక్రమాలు భూ కబ్జాలు ఇసుక మాఫియా వంటి అనేక అక్రమాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్కు పరిపాలించే నైతికత కోల్పోయారని ఆయన అన్నారు. కాలేశ్వరం కన్నా ముందుగా ప్రారంభించిన పాలమూరు రంగారెడ్డి భూనిర్వాసితులకు ఆవాసాలు కోల్పోయిన వాళ్లకు నేటికీ పరిహారం అందించకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. 2013 భూ సేకరణ చట్టం అమలు చేయకపోవడం వల్లే కుమ్మెరలో రైతు ఆవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల పరంపరకు ముమ్మాటికి కెసిఆర్ ఏ బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలోనే రూపుదిద్దుకున్న పాలమూరు ఎత్తిపోతల పథకమే గాక కాంగ్రెస్ మొదలుపెట్టి పూర్తి చేసిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని సైతం నిర్వీర్యం చేశారని ఆయన మండిపడ్డారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ప్రారంభానికి వస్తున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవోలు ఎమ్మార్వోలు ఊడిగం చేస్తున్నారని ఆయన తప్పుపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను చూసి ప్రజలు చీకొడుతున్నారని ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రాజ్యాంగపరంగా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో బిజెపి 40 శాతం అవినీతికి పాల్పడితే తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం 70శాతంఅక్రమాలకు ఒడిగడుతుందని ఆయన విమర్శించారు. బహిరంగ సభలకు పార్టీ ప్రచారానికి ఆర్టిసి కి రాష్ట్ర ప్రభుత్వం 5400 కోట్ల అప్పు పడిందని వెంటనే వాటిని చెల్లించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఆర్టీసీ బస్సులను అడిగితే ససేమిరా అన్న సజ్జనర్ టిఆర్ఎస్ బహిరంగ సభలకు బస్సులను ఎందుకు పంపుతున్నారో చెప్పాలని నిలదీశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రులు తెలంగాణ వాసులను మోసం చేస్తే స్వరాష్ట్రంలో తెలంగాణ వాసులే మోసాలకు ఒడిగడుతున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామికంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ మాజీ జెడ్పిటిసి కోటయ్య కాంగ్రెస్ నాయకులు నాగం శశిధర్ రెడ్డి కూచుకున్న రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఈవిఎంలతో ఓటు వినియోగంపై అవగాహన

నవతెలంగాణ - మదనాపురం

ప్రజలందరూ ఓటును ఈవీఎం మిషన్ల ద్వార ఏ విధంగా వినియోగించుకోవాలి అనే ప్రక్రియపై తహశీల్దారు అబ్రహం లింకన్, షేక్ మున్నా అవగాహన కల్పించారు.మదనాపురం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతి ఆవరణలో ఓటర్లకు పలు అంశాలపై గురువారం సూచనలు కల్పించారు.ప్రతి ఒక్కరు ఓటును వినియోగించుకోవాలన్నారు.మిషన్లపై గుర్తులతో పాటు పలు వివరాలు పొందు పరచబడతాయని వెల్లడించారు.ఓటర్లందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర రెడ్డి, ఆర్ ఐ భాస్కర్ రెడ్డి,బిఎల్ఓ లు, ఆయా గ్రామాల ఓటర్లు పాల్గొన్నారు.



ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు చేయాలి

- రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాలి
- ఎలక్టరల్ రోల్ అబ్జర్వర్ భారతీ లక్పతి నాయక్



నవతెలంగాణ -వనపర్తి

సరైన ఆధారాలతోనే ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు చేయాలని, అలాగే ఓటరు జాబితాను వంద శాతం పారదర్శకంగా సిద్ధం చేయాలని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్ అన్నారు. గురువారం ఆమె వనపర్తి జిల్లాలో పర్యటించారు. వనపర్తి సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి ఆమె తహసీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు నమోదు నిరంతర ప్రక్రియ అని ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడంలో కీలక పాత్ర పోషించేది ఓటు హక్కు మాత్రమే అన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 2023 ఓటరు జాబితాను సిద్ధం చేయడానికి ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు ఎన్నికల సంఘం సూచించిన షెడ్యూల్ ప్రకారం అన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్‌లెవల్ ఏజెంట్లను నియమించి ఓటరు నమోదు 100 శాతం సక్రమంగా జరిగేలా భాగస్వాములు కావాలని సూచించారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా అక్టోబర్ మాసంలో తుది ఓటరు జాబితాను విడుదల చేయాలని అన్నారు. ఒకేసారి ఇచ్చే బల్క్ అప్లికేషన్లను ఎట్టి పరిస్థితులలో అనుమతించకూడదని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని సూచించారు.



ఓటర్ జాబితాలోని ఎవరైన పేరు తొలగింపుకు అవసరమైన రుజువు పత్రాలు తప్పనిసరిగా ఉండాలని రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని ఆమె సూచించారు. స్థానిక రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ఓటరు జాబితా లో చేర్పు మార్పులపై సరైన సమాచారం ఇచ్చి అధికారులకు బీఎల్ఓ లకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కమిషన్ తన ప్రక్రియను అంతా పారదర్శకంగా ఉంచుతుందని జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జనాభా ప్రాతిపదికన ఓటరు నమోదులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ఈనెల 19వ తేదీ వరకు మాత్రమే సమయం ఉన్నందున అర్హత ఉన్న వారు ఏ ఒక్కరూ మిగిలి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గుర్తించిన లోపాలు అన్నింటిని సరి చేసుకోవడానికి రిటర్నింగ్ అధికారిని సద్వినియోగం చేసుకోవాలని తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న వారందరూ సెలవులపై వెళ్లే అవకాశం లేదని అందుకు అనుమతించలేమని సూచించారు. ఆర్వో, ఏఈఆర్వోల స్థాయిలో పెండింగ్ లు లేకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ తిరుపతిరావు, ఆర్డిఓ పద్మావతి నియోజకవర్గంలోని తాసిల్దారులు, నాయబ్ తహసిల్దారులు, బిఎల్వోలు, బిఎల్వోల సూపర్వైజర్లు సి సెక్షన్ సూపరిండెంట్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ప్రభుత్వ తీరు మారాలి



వనపర్తి : అంగన్వాడీలు సమస్యలపై ప్రభుత్వ తీరును మార్చుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు అన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో వనపర్తి పాలిటెక్నిక్ నుంచి రాజీవ్ చౌక్ ,అంబేద్కర్ చౌక్ మీదుగా సిడిపిఓ అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయము చేరుకొని అక్కడ పెద్దపెట్టున నినాదాలు చేశారు. పాత ఆర్‌బి ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించారు. అనంతరం ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ శేఖర్ కు వినతిపత్రం అందజేశారు. తాళాలు పగులగొట్టిన వివరాలు సెక్టార్ వారిగా ధరకాస్తు లు అందజేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ సెప్టెంబర్ 11 నుండి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెపై ప్రభుత్వం చాలా నిరంకుశంగా, నియంతృత్వంగా వ్యవహరించడం అన్యాయం. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మెలో ఉండంగా చట్టప్రకారం సమ్మె చేస్తుంటే చట్ట విరుద్ధంగా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి తాళాలు పగలగొట్టి సెంటర్లలో ఉన్న సరుకులు మిగతా సామానుకు రక్షణ లేకుండా చేయడం సరైనది కాదని విమర్శించారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి. నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత, ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి, ప్రాజెక్టు కార్యదర్శి సుమతి, రమాదేవి ,విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, సావిత్రి, విజ్జు లతా, ఇందిర, విజయభారతి, విజయ, పద్మ సునంద తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకుంటామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం పెబ్బేరులో ర్యాలీ నిర్వహించారు. సెప్టెంబర్ 14న అంగన్వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మె 4వ, రోజు కు చేరింది. సమ్మెలో భాగంగా పెబ్బేర్ మార్కెట్ యార్డ్ నుండి. సిడిపిఓ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, సిడిపిఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు రాధ, జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, శాంతాబాయి, సుగుణ బాయ్, శారద, భారతి, లక్ష్మి, గోవిందమ్మ, వెంకటేశ్వరమ్మ లలిత, పెబ్బేర్ ప్రాజెక్టు పరిధిలోని పెబ్బేరు, శ్రీరంగాపూర్, పాన్గల్ వీపనగండ్ల, చిన్నంబావి, మండలాలలోని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్,తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో గురువారం అంగన్వాడీ టీచర్లు సమ్మెలో భాగంగా బస్టాండ్ నుండి గాంధీ చౌక్ మీదుగా సిడిపిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు .అనంతరం సిడిపిఓ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, అంగన్వాడి జిల్లా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలను తాళాలు పగలగొట్టడం, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్ధి చెప్పాడానికి రోజులు దగ్గర పడ్డాయని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా అధ్యక్షులు శారద, నాయకులు నాగేంద్రమ్మ, వెంకటేశ్వరమ్మ ,విజయమ్మ, నిర్మల, మంజుల, రేణుక, పద్మ, రాధా ,పరిమళ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.



తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలకు వనపర్తి వాసుల ఎంపిక

నవతెలంగాణ -వనపర్తి

తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలలో సేవలందిస్తున్న ప్రముఖులకు తెలుగు వెలుగు జాతీయ పురస్కారాలను అందించేందుకు నిర్ణయించింది. ఈనెల 17వ తేదీన హైదరాబాదు చిక్కడపల్లి లోని త్యాగరాయగాన సభలో నిర్వహించే ఈ పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వనపర్తికి చెందిన ప్రముఖ కవి వి వీరాచారికి సాహితీ సేవా రంగంలోతెలుగు వెలుగు దాశరధి కృష్ణమాచార్య సాహితీ జాతీయ గౌరవ పురస్కారానికి ఎంపికయ్యారు. అలాగే వి చెన్నయ్య చారి కి ఆధ్యాత్మిక సేవా జ్యోతి జాతీయ గౌరవ పురస్కారానికి ఎంపికయ్యారు. జాతీయ పురస్కారాలకు ఎంపికైన వీరాచారిని, చెన్నయాచారిని పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

బాధితులకు ఎమ్మెల్యే అందజేత

నవతెలంగాణ మదనాపురం

మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామానికి చెందిన తిరుపతమ్మ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. వైద్యం కోసం హైదరబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరింది.బాధితురాలి పేదరికంపై కొన్నూర్ గ్రామ ఎంపిటిసి శరత్ రెడ్డి దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డికి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తిరుపతమ్మకు మెరుగైన చికిత్సలు అందించడానికి ఆమె కుటుంబ సభ్యులకు గురువారం రూ. 2లక్షల 50వేల ఎల్ఓసీని అందజేశారు.

కుటుంబాన్ని వడ్డే రాములు పరామర్శ

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని తిర్మలాయపల్లె గ్రామానికి చెందిన గడ్డమీది వెంకటేష్ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందాడు. గురువారం మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు వడ్డే రాములు వెంకటేష్ కుటుంబాన్ని ఆ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు.కుటుంబ సభ్యులకు దైర్యాన్ని కల్పిస్తూ 5000రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.వీరి వెంట సర్పంచ్ శారద కృష్ణ, ఎంపిటిసి సరస్వతి రాంచందర్, నాయకులు కొండన్న, రాఘవులు,కుర్మన్న, సందు బాలన్న, భూపని రాములు తదితరులు ఉన్నారు.

నేడు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే.,

ఆత్మకూరు : అమర చింత పట్టణ, మండల పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొంటున్నట్లు మండల, పట్టణ అధ్యక్షులు రమేష్, నరసింహ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నాగల్ కడుమూర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ అనంతరం, అమరచింత పట్టణంలో కొత్త బస్టాండ్ దగ్గర చాకలి ఐలమ్మ విగ్రహం కి స్థలానికి పూజ, మైనార్టీ చెక్కుల పంపిణీ, సింగంపేట, మరియు చంద్రఘడ్ గ్రామాలలో శంకుస్థాపన , పామ్ రెడ్డి పల్లి గ్రామం నుండి కేజీబీవీ పాఠశాల వరకు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొంటున్నట్లు వారు పేర్కొన్నారు. కావున మండల పట్టణ పరిధిలోని ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.



ఉద్యోగ భద్రత కోసం కృషి చేస్తా : రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

వనపర్తి : రాష్ట్రంలో తమ డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేపట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగుల కృషి చేస్తానని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆయన గురువారం సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లు న్యాయ సమ్మతమైనవని తెలిపారు. ఈ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం తానుసీఎం కేసీఆర్ అపాయి ంట్మెంట్ కోసం వెయిట్ చేస్తున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ దొరకగానే సమస్యలను పూర్తిగా నిర్మూలించేందుకు సాయి శక్తుల సీఎం కేసీఆర్ ను ఒప్పిస్తానని హామీ ఇచ్చారు. నిరవధిక సమ్మె



చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా నిలిచామని, భవిష్యత్తులోనూ అండగా ఉంటామని సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తన బాధ్యతని గంటాపదంగా చెప్పారు. రెగ్యులరైజ్ చేయడం కోసం మాట్లాడతానని చెప్పారు. ఉద్యోగులు చేస్తున్న డిమాండ్లు పరిష్కరించదగినవేనని అన్నారు.

దీక్షలకు జిహెచ్ఎం అసోసియేషన్ జేఏసీ మద్దతు

జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన తెలంగాణ జిహెచ్ఎం అసోసియేషన్ తరపున గురువారందీక్షా శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఈ దీక్ష శిబిరానికి మద్దతు తెలిపిన జిహెచ్ఎం అసోసియేషన్ సభ్యులు 26000 వేలు ఆర్థిక సహాయం అందించారు. రిలే నిరాహార దీక్షల కు సంఘీ భావం తెలుపుతూ తమ వంతుగా హార్దిక మరియు ఆర్థిక సహాయ సహకారాలు అందించినందుకు ఎస్ ఎస్ ఏ జేఏసీ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల శాఖ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ కోశాధికారి బాలవర్ధన్ సహాయ కార్యదర్శిలు ఉమామహేశ్వర్ రెడ్డి సౌమ్యరాణి శ్రీనాథ్ వెంకటయ్య మీడియా ఇంచార్జ్ మహమ్మద్ వహీద్ రవి మహిళా అధ్యక్షురాలు అరుణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అవినీతికి పాల్పడితే అదే చౌరస్తాలో ఉరి తీయండి

- కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు తూడి మేఘారెడ్డి

వనపర్తి : రేపు జరగబోయే ఎన్నికల్లో తనకు సహకరించి తనను ఆశీర్వదించాలని.. మీ ఆశీర్వాదాలతో నేను అందలమెక్కి అవినీతికి పాల్పడినట్లు మీరు గుర్తిస్తే ఇదే చౌరస్తాలో ఉరి తీయాలని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు తూడి మేఘరెడ్డి అన్నారు. ఈనెల 17న తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ ఆధ్వర్యంలో జరిగే కాంగ్రెస్ విజయభేరి సన్నాహక సభలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, మేఘ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. గురువారం ఉదయం వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజ చేసి అక్కడి నుంచి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాదయాత్రగా బయలుదేరి గాంధీ చౌక్, అంబేద్కర్ చౌక్, రాజీవ్ గాంధీ చౌక్, ఇందిరా గాంధీ చౌక్, భగీరథ చౌరస్తా మీదుగా లక్ష్మీ కృష్ణ కళ్యాణ మండపం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధిస్తుందని వనపర్తి నియోజకవర్గం లోను కాంగ్రెస్ పార్టీని విజయం సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచించిన వ్యక్తికే ఎమ్మెల్యే సీటు వస్తుందని ఎవరికి సీటు వచ్చినా తామందరం కలిసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మేఘారెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక తామే అభివృద్ధి చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక 10 జిల్లాలుగా ఉన్న రాష్ట్రం 33 జిల్లాలుగా ఏర్పడిందని ఈ 33 జిల్లాల్లోనూ అన్ని జిల్లాలకు మెడికల్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, అన్ని మంజూరు అవుతున్నాయని కేవలం వనపర్తి జిల్లాకు మాత్రమే మంజూరు కావడం లేదని అదేదో తామే అభివృద్ధి చేశామని చెప్పడం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు. రోడ్ల విస్తరణ చేశామని చెప్పుకునే అధికార పార్టీ నాయకులు 2018 నాటికే నాగర్కర్నూల్, కొత్తకోట లాంటి పట్టణాల్లో రోడ్ల విస్తరణ పూర్తయిందని పట్టణ అభివృద్ధిలో భాగంగా చేసిన పనులను సైతం తామేదో చేశామని చెప్పుకోవడం



విడ్డూరంగా ఉందన్నారు.రోడ్ల విస్తరణ లో భాగంగా రోడ్డు కటింగ్ వ్యవహారంలో ప్యాకేజీల వ్యవహారం నడిపి తమ జేబులు నింపుకున్నారే తప్ప నిరుపేద కుటుంబాలైన చిరు వ్యాపారులకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆయన విమర్శించారు.గత 50ఏళ్ల క్రితమే వనపర్తి నియోజకవర్గం విద్యావంతంగా అభివృద్ధి చెందిందని ఆనాడే వనపర్తి లో పైసలు ముద్రించే యంత్రాలు, విద్యుత్ తయారి యంత్రాలు ఆర్టీసీ డిపో కూడా ఉండవని పేర్కొన్నారు.నేను అభివృద్ధి చేశాను అంటూ తాత్కాలికానందం పొంది ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులు కూడా తమ పేరును పెట్టుకోవడం సిగ్గుచేటు అన్నారు.వనపర్తి రాజా రామేశ్వరరావు తనకున్న ఆస్తులను ప్రభుత్వ పరంగా చేసిన తన పేరు ఎక్కడ కూడా వాడుకోలేదని గుర్తు చేశారు.ఉన్న నీళ్ల ట్యాంకులకు రంగులేసి మిషన్ భగీరథ పనులు చేశామన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాతే మీరందరూ నీళ్లు తాగుతున్నాం న్నట్లుగా వ్యవహరించడం తెలంగాణ పార్టీ నాయకులకే చెల్లిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఉన్న ఆస్తుల వివరాలు నేడు అక్రమంగా సంపాదించిన ఆస్తుల వివరాలు ఏ విధంగా పెరిగాయని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ అధ్యక్షులు రవికుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు రాధాకృష్ణ, వెంకటేష్ బ్రహ్మచారి, సర్పంచులు, శ్రీనివాస్ రెడ్డి, రాధాకృష్ణ, రమేష్ యాదవ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సత్య రెడ్డి, సతీష్, రాములు, అచ్యుత రామారావు, రమేష్ గౌడ్, రంజిత్,వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, శంకర్ నాయక్, శ్రీహరి గట్టు యాదవ్, సతీష్ యాదవ్ , ఎంపీటీసీలు, మాజీ ఎంపిటిసిలు, సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్ కర్నూల్
శుక్రవారం | సెప్టెంబర్ 15, 2023 | www.navatelangana.com

తాళాలు ఇవ్వాలంటూ బెదిరింపులు

కోడేరు : మండల పరిధిలోని తీలపల్లి గ్రామానికి చెందిన రెండో అంగన్వాడి సెంటర్ కృష్ణమ్మ అనే అంగన్వాడి టీచర్‌ను ఆ గ్రామ పంచాయతీ సెక్రెటరీ బీరువాలో బంగారం ఉందంటూ తాళాలు ఇవ్వాలంటూ అంగన్వాడి టీచర్‌ను ఒత్తిడికి గురి చేస్తుందని అంగన్వాడి టీచర్ కృష్ణమ్మ విలేకరులకు తెలిపారు. స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమం చేపడుతుంటే పంచాయతీ కార్యదర్శి కావాలని తాళాలు ఇవ్వాలంటూ బెదిరింపులకు పాల్పడుతుందనీ ఆమె తెలిపారు.

సంక్షేమ పథకాలు అమలు చేయడంలో తెలంగాణ నెం.1



వంగూరు : వినుత సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలకు అందిస్తూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే నెం.1గా నిలుస్తుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వంగూర్ మండలం లోని వలు గ్రామాలు తుమ్మలపల్లి అంకిల్లా రాములమ్మకు రూ.1లక్ష 25వేలు, పోల్కంపల్లి అంకు గోపాల్‌కు రూ.28వేలు, డిండి చింతపల్లి కాంపల్లి లక్ష్మమ్మకు రూ.1లక్ష, నిజాంబాద్ ఈడమోని సురేష్‌కు రూ.62,500, తిరుమలగిరి ముత్యాలమ్మకు రూ.60వేలు, శాంతాబాయి రూ.60వేలు, గాజర ఎం.మహేష్‌కు రూ.26వేల చెక్కులను గురువారం ఎంపీ పోతుగంటి రాములు హైదరాబాద్‌లోని తన ఛాంబర్‌లో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎంపీ పోతుగంటి రాములు హైదరాబాద్లోని ఎంపీ క్యాంప్ ఆఫీసులో పలువురికి అందజేశారు. పిరట్వానిపల్లి గ్రామానికి చెందిన చిక్కులపల్లి రాఘవేందర్ రూ.36వేలు, అరిగే కాసిమ్ రూ.34వేల చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిరాట్వాన్ పల్లి గ్రామ వార్డు మెంబర్ పేట్చేటి భీమయ్య పాల్గొన్నారు.

అధికారుల ఒత్తిడితోనే బోజ్జమ్మ మృతి : సీఐటీయూ



కందనూలు : పెద్ద ముద్దనూరు గ్రామ అంగన్వాడి ఆయాగా పనిచేస్తున్న బోజ్జమ్మ ఐసీడీఎస్ అధికారుల వేధింపులతో మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యంతో మరణించిందని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించిన బొజ్జమ్మ మృతదేహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా అంగన్వాడి ఉద్యో గులు తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె నిర్వహిస్తుంటే ఐసీడీఎస్ అధికా రులు వెళ్లి అంగన్వాడి సెంటర్ తాళాలు పగలగొట్టడం చూసి మానసిక ఒత్తిడికిలోనై అనారోగ్యానికి గురై మరణించిందన్నారు. సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీలపై మానసిక ఒత్తిడి చేస్తే ఇంకా అనేక మంది మరణించే పరిస్థితి ఉన్నదన్నారు. బొజ్జమ్మ కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు. సందర్శించిన వారిలో లక్ష్మమ్మ, వెంకటమ్మ, అంజనమ్మ, అలివేల ఉన్నారు.

అప్పాజీపల్లికి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు




తిమ్మాజిపేట : నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలంలోని అప్పాజీపల్లి గ్రామనికి రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2023 అవార్డు లభించింది. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన గ్రామ సర్పంచ్ జల్లి తిరుపతమ్మ ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులు వినియోగించుకొని గ్రామంలో అన్ని రకాల అభివృద్ధి వనరులను అధికారుల సహకారంతో పూర్తి చేశారు. దీంతో గుర్తించిన రాష్ట్ర అధికారులు ఈ అవార్డును ఎంపిక చేశారు. గురువారం హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఇంటిగ్రేటివ్ రూరల్ డెవలప్మెంట్ గోల్డెన్ జూబ్లీ హాల్‌లో జరిగిన సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామ సర్పంచ్ తిరుపతమ్మను సన్మానించి గ్రామ పంచాయతీకి రూ.10లక్షలు పనుల కొరకు అవార్డుగా నగదు పురస్కారం ప్రకటించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఎంపీఓ బ్రహ్మచారి, ఎస్‌బీఎం కో-ఆర్డినేటర్స్ ఊషన్న వున్నారు.

టెట్‌కు సర్వం సిద్ధం




కందనూలు : ఉపాధ్యాయ ఉద్యోగాలకు ప్రధానమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) జిల్లాలో ఈ నెల 15న నిర్వహించనున్న టెట్ పరీక్షకు సంబంధించిన 36 పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు టెట్ జిల్లా అబ్జర్వర్, రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి తెలిపారు. గురువారం నాగర్‌కర్నూల్ డీఈఓ కార్యాలయంలో చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్మెంట్ల అధికారులకు పరీక్షకు సంబంధించిన మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని డీఈఓ గోవిందరాజులుతో కలిసి ఆమె పరిశీలించారు. సిబ్బంది నియామకం తదితర అంశాలపై సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపర్డెంట్లను ఆమె ఆదేశించారు. ఏ చిన్న పొరపాటు జరిగిన అందుకు చీఫ్ సూపరిండెంట్‌లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజ్, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రవి యాదవ్, శ్రీనివాస చారి, సిబ్బంది వెంకట్, సాయి, సునీల్, పవన్, కృష్ణ, చీఫ్ సూపర్డెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు



బిజినేపల్లి : ఎస్పీ కే.మనోహర్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా పాలెం శ్రీ వెంకటేశ్వర జూనియర్, డిగ్రీ కళాశాలలో షీ టీమ్ ఇంచార్జీ, ఏఎస్ఐ విజయలక్ష్మి ఆధ్వర్యంలో షీ టీమ్ పోలీసులు విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, అమ్మాయిలను వేధింపులు, చదువుపై శ్రద్ధ, గోల్ సెట్టింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనార్థాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థినీలపై కళాశాలలో ర్యాగింగ్ పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలేజీలలో, బస్‌స్టాప్‌లలో, నిర్మానుష్య ప్రాంతాల్లో అమ్మాయిలను ఎవరైనా వేధింపులకు గురిచేసినట్లయితే వెంటనే జిల్లా షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712657676 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే అమ్మాయిలని ఎవరైనా వేధింపులకు గురి చేసిన ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేసినట్లు అయితే వెంటనే షి టీం పోలీసులకు ధైర్యంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని అని సూచించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్స్ విద్యా రాణి మరియు జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఆనంద్ గౌడ్, విద్యార్థినిలు, షి టీం సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్ వెంకట్ నాయక్ పాల్గొన్నారు.

బీసీలకు లక్ష సాయం దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే



కందనూలు : కులవృత్తులు రోజు రోజుకు అంతరించి పోతున్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తు వారిని ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్‌కర్నూల్ నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 300మంది లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే రూ.3కోట్ల బీసీబంధు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రకరకాల కులవృత్తుల వారు అనేక ఇబ్బందులు పడుతు న్నారని, వారి ఇబ్బందుల దృష్టిలో పెట్టుకొని వారికి తెలంగాణ ప్రభుత్వం చేయుత నిస్తుందన్నారు. బీసీల కోసం ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బీసీబంధు దేశానికే ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునం దన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్ జీ, మార్కెట్ కమిటీ చైర్మన్ కిరణ్, కురుమయ్య, గ్రంథాలయ చైర్మన్ హనుమంతరావు, మున్సిపల్ చైర్మన్ కల్పనా భాస్కర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ యాదయ్య ఎంపీపీ నరసింహారెడ్డి, జడ్పీటీసీ శ్రీశైలం, తెలకపల్లి ఎంపీపీ కొమ్ము మధు, వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్

కందనూలు : జాతీయ భాష హిందీ వికాసానికి ప్రతి హిందూ ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు హిందీ అధ్యాపక మంచు ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయా పాఠశాలల్లో హిందీ భాషలో పద్య పోటీలను కవితలను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్‌యూపీపీ అధ్యక్షులు జగదీష్, ప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా అధ్యక్షులు విజయకుమార్, హిందీ అధ్యాపక మంచు జిల్లా అధ్యక్షులు ఖాజా, అరుణ్, జిల్లా నాయకులు మహమ్మద్ బురాన్, సాజీద్, రూపులా నాయక్, రమేష్, మల్లయ్య, నాగేశ్వర్, రెహనా బేగం పాల్గొన్నారు.

తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-కందనూలు

ఈనెల17న జిల్లాలో తెలంగాణ జాతీయ సమైక్యతా దినో త్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. జిల్లాలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 9గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు జాతీయ పతాకం ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తానని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

త్వరలోనే ఉమామహేశ్వర ప్రాజెక్టు ప్రారంభం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు
- కోటి యాభై లక్షలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం
- అచ్చంపేట ప్రాంతాన్ని సుందర నగరంగా అభివృద్ధి చేస్తాం



అచంపేట్ రూరల్ : ఉమామహేశ్వర ప్రాజెక్టు టెండర్లు పూర్తి అయ్యాయని, త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని మండలాల అధికారులు, పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేటలో నాలుగు కోట్ల యాబది లక్షల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు నిర్మాణం చేపడుతామన్నారు. మార్కెట్ యార్డును ప్రజలకు అవసరమయ్యే విధంగా సుందరంగా నిర్మించి మార్కెట్ యార్డు చుట్టూ రోడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా అచ్చంపేట ప్రాంతాన్ని సుందర నగరంగా అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని సుందరమైన, ఆహ్లాదభరితంగా రూపొందించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మంజూరైన ఐదు వంద పడకల ఆస్పత్రిలో ఒక దానిని అచ్చంపేటకు తీసుకొచ్చామన్నారు. అచ్చంపేట ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తుంటే ఇక్కడి ప్రతిపక్ష నాయకులు ఓర్వలేక ఆరోపణలు చేయడం సమంజసం కాదని హితవుపలికారు. ఈనెల 16న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వెటరన్స్‌ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన అనంతరం నిర్వహించే బహిరంగ సభకు అచ్చంపేట నియోజకవర్గం నుంచి అన్ని మండల, గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే నెలలో అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గడపగడపకు జీబీఆర్ అనే కార్యక్రమం నిర్వహించి ప్రతిపక్షాల గుండెలు పగిలేలా ప్రజల మధ్యకు వెళ్తామన్నారు. దేశంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సీఎం కేసీఆర్ సారథ్యంలో భారతదేశం బంగారు దేశంగా మారుతుందని అభివర్ణించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బలుస అరుణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శైలజా విష్ణువర్ధన్ రెడ్డి, ఆయా మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్లు, పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, డివిజన్, మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దున్నేవాడికే భూమి కావాలి : సీపీఐ(ఎం)



కందనూలు : పేద ప్రజల కోసం దున్నేవాడికి భూమి కావాలని మహిళల మానప్రాణాలను దోచుకున్న భూస్వామ్య రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు 4వేల మంది అమరులయ్యారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలలో భాగంగా సీపీఐ(ఎం) నాగర్‌కర్నూల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మోటార్ సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం దున్నేవాడికి భూమి కావాలని మహిళల మానప్రాణాలను దోచుకున్న భూస్వామ్య రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు 4వేల మంది అమరులయ్యారన్నారు. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి బీజేపీకి సంబంధం లేదని, సాయుధ రైతాంగ పోరాటంలో ఏ ఒక్క బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్త మరణించాడో బీజేపీ నాయకులు చెబితే బాగుంటుందన్నారు. సాయుధ రైతంగా పోరాటానికి సంబంధం లేని బీజేపీ విమోచన దినమంటూ హిందూ, ముస్లింల మధ్య తగాదాలు పెంచే విధంగా ప్రయత్నిస్తుందన్నారు. 17న అమిత్ షా ఏ మొహం పెట్టుకొని తెలంగాణ విమోచన దినోత్సవ సభకు వస్తున్నాడన్నారు. ఏర్పాటైన తెలంగాణకు కూడా విభజన హామీలు అమలు చేయలేని బీజేపీ సాయుధ రైతాంగ పోరాటం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటం ముమ్మాటికి కమ్యూనిస్టులదేనని, ఆ త్యాగాలు కూడా కమ్యూనిస్టులవేనన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, కే.గీత, మండల కార్యదర్శి అశోక్, కాశన్న, నవీన్, తారా సింగ్, సుభాష్, సురేష్, నాగరాజు, బచ్చలు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే రెండు లక్షలు రుణమాఫీ

- సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒకేసారి రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాపూర్ తండాలో గురువారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ డిక్లరేషన్ వివరించారు. సీఎం కేసీఆర్ ఎన్నికలు సమీపిస్తున్న ధర్నాలో ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. గిరిజన తండాల అభివృద్ధి ధ్యేయంగా ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించామన్నారు. వివిధ కారణాలతో ఇబ్బంది పడుతున్న 9మంది బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదువేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సొంత నిధులు లక్ష 50వేల రూపాయలతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా నాయకులు నిజాముద్దీన్, గ్రామ కమిటీ అధ్యక్షులు శంకర్ నాయక్, యువజన విభాగం తాలూకా అధ్యక్షులు అనిల్ గౌడ్, మాజీ సర్పంచ్ తోల్య నాయక్, జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సభకు స్కూల్ బస్సులా ?

- ఐఎన్‌టీయూసీ తాలుకా అధ్యక్షులు మహబూబ్ అలీ



అచంపేట్ రూరల్ : కొల్లాపూర్ మండలం, నార్లాపూర్ ఎత్తిపోతల ప్రాజెక్టును ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించడాన్ని రానున్న ఎన్నికల స్టంట్‌లో భాగమని ఐఎన్‌టీయూసీ అచ్చంపేట తాలుకా అధ్యక్షులు మహబూబ్ అలీ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రారంభానికి వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభకు అన్ని డిపోల నుండి బస్సులను పంపించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం ఏర్పడుతుందని, ఇదీచాలక అన్ని ప్రయివేటు విద్యాసంస్థల బస్సులను కూడా ఇట్టి సభకు పంపించడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంటుం దన్నారు. మోసపూరిత మాటలతో ప్రజలను మభ్య పెట్టుతున్న కేసీఆర్ మాటల్ని ప్రజలందరూ గమనిస్తున్నారని, మార్పును కోరుతున్న ప్రజలు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టుతారని, కేసీఆర్ జైలుకు వెళ్లడం కూడా అంతే నిజమన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



బిజినేపల్లి : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని గురువారం మండలం ఎమ్మార్వో కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం డిటి.రాజేష్ కుమార్ వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, మండల నాయకులు హనుమంతు, కార్మికులు రాజు, అలివేల, వెంకటమ్మ, కృష్ణమ్మ బంగారమ్మ, లక్ష్మి కృష్ణయ్య, సుశీల, కౌసల్య, అనురాధ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

'ఎల్అండ్‌టీ కంపెనీపై చర్యలు తీసుకోవాలి'

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/కందనూలు : రైతు మరణానికి కారణమైన ఎల్ అండ్ టీ కంపెనీపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పర్వతాలు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు అన్నారు. రైతు అల్లోజీది ప్రభుత్వ ఆత్యానేనని వారు ఆరోపిం చారు. నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో బుధవారం ఆత్మహత్య చేసు కున్న రైతు అల్లోజీ(40) రాష్ట్ర ప్రభుత్వ రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఆత్మహత్య చేసుకున్నారని, అల్లోజీ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. గురువారం కుమ్మెర గ్రామంలోని అల్లోజి పార్తివదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా నాయకత్వం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సంయుక్తంగా సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దీనిపై స్పందించాలని డిమాండ్ చేశారు. మృతుడు అల్లోజీకి నలుగురు అన్నదమ్ములు ఉన్నారని వట్టెం రిజర్వాయర్ ప్రారంభం అప్పుడే వీరికి ఉమ్మడిగా ఉన్న 19ఎకరాల వ్యవసాయ భూమిలో నుంచి దాదాపుగా 5ఎకరాలు రిజర్వాయర్ దగ్గర మోటర్లు పనిచేయడం కోసం ఎల్ అండ్‌టీ కంపెనీ విద్యుత్ సబ్‌స్టేషన్ కోసం భూమి తీసుకున్నారు. అప్పటి నుండే ఎకరాకు రెండు లక్షలు ఇస్తామంటే మాకు డబ్బులు సరిపోవని అల్లోజీ వారి అన్నదమ్ములు కోర్టును ఆశ్రయించారు. అప్పటినుండి నేటి వరకు కోర్టు చుట్టూ తిరుగుతూ 14 సెప్టెంబర్ 2023న కోర్టులో హీరింగ్ ఉన్నటువంటి నోటీసును అల్లోజీ చూసిన వెంటనే తన వ్యవసాయ పొలంలోకి వెళ్లాడు. దీంతో మేఘ కంపెనీ వాళ్ళు వచ్చి అల్లోజీని దుర్భాషలాడుతూ కంపెనీ వారు నీకు ఎకరాకు రెండు లక్షల నాలుగు వేలు మాత్రమే కోర్టు ఇస్తుందని, అంతకన్నా ఎక్కువ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండనడంతో మనస్థాపానికి గురైన అల్లోజీ తన ఇంటి దగ్గరికి వచ్చి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు అని కుటుంబ సభ్యులు తెలిపారు. మిగతా 14 ఎకరాల వ్యవసాయ పొలంలో ప్రస్తుతం దుక్కిదున్ని పత్తిసాగు చేశారని, అట్టి పత్తి మొలకల్లో కంపెనీ వారు అక్రమంగా మట్టి వేయడంతో కంపెనీ దగ్గర వాదన దిగడంతో మట్టి వేసినందుకు రూ.40వేల అల్లోజీ కుటుంబానికి బాండ్ పేపర్‌పై సంతకాలు చేయించుకొని ఇచ్చినట్లు మృతుని భార్య అనంత అంజనమ్మ ఆరోపించారు. మృతుడు అన్నదమ్ములు సాగు చేసేటువంటి భూమి సాగుకు అనువైన భూమి కాదని రెవెన్యూ అధికారులు తప్పుడు రిపోర్టు కోర్టుకు ఇవ్వడంతోనే తాను మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నారని, ఈ హత్య రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ హత్యేనని ఆయన ఆరోపించారు. జిల్లావ్యాప్తంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో నిర్వాసితులైనటువంటి రైతులకు, ప్రజలకు పూర్తిగా నష్టపరిహారం ఇవ్వకుండానే ప్రాజెక్టు పనులు సైతం ఇంకా 40శాతానికి పైగా చేయాల్సి ఉన్నా కూడా ఆగమేఘాల మీద సెప్టెంబర్ 16న ముఖ్యమంత్రి నార్లాపూర్ రిజర్వాయర్ దగ్గర మోటర్లు ప్రారంభించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఆత్మహత్య చేసుకున్న రైతు అల్లోజీకి న్యాయమైన పరిహారం చెల్లించాలని భూమికి భూమి ఇవ్వాలని కుటుంబంలో వారికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతు అల్లోజికి న్యాయం జరిగేంత వరకు అన్ని రహిత సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేస్తారని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అశోక్, కాశన్న, తారా సింగ్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.కృష్ణాజి, విద్యార్థి సంఘం నాయకులు ఎం.కార్తీక్ పాల్గొన్నారు.

కేసీఆర్ పతనం ప్రారంభమైంది

- అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



అచ్చంపేట రూరల్ : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారమై రాజ్యాంగ బద్ధంగా 15 రోజుల ముందస్తు సమ్మె నోటీస్ రాష్ట్ర కమీషనర్‌కు, కలెక్టర్లకు, ప్రాజెక్టు డైరెక్టర్లు, తహశీల్దార్లకు ఇచ్చి శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులపై ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించకపోవడం దారుణమని, అంగన్వాడీ ఉద్యోగులపై చిన్న చూపు చూస్తూ వారి మనోవేదనకు గురౌతున్న కేసీఆర్ పతనం ఇక్కడి నుండే ప్రారంభమైందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్ అన్నారు. గురువారం అంగన్వాడీ ఉద్యోగస్తుల 4వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా అచ్చంపేట పట్టణంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు అంగన్వాడీ ఉద్యోగుల సంఘం నిర్వహించిన నిరసన దీక్షలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మల్లేష్, అంగన్వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి పార్వతమ్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనడంతో సెంటర్లు మూసివేయబడి వున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. కానీ సీడీపీఓ, సూపర్‌వైజర్‌లు కేంద్రాలు తెరిచినట్లు, పిల్లలకు పోషకాహారం ఇస్తున్నట్లు పై అధికారుల మెప్పు కోసం తప్పుడు నివేదికలు ఇస్తూ దీక్షను తప్పుదోవ పట్టించడమే కాకుండా కేంద్రాల తాళాలు పగులగొట్టుతున్నారని, ఇది హేయమైన చర్య అని, వెంటనే ఇట్టి చర్యలు ఆపకపోతే సీడీపీఓ, సూపర్‌వైజర్‌ల ఇంటి ముందు సామూహిక దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన కోరికలైన శాశ్వత ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు రూ.25వేల కనీస వేతనం ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, పదవీ విరమణ అనంతరం టీచర్లకు 10లక్షలు, ఆయాలకు 5లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. లేని పక్షంలో ఈ ఉద్యమం పెద్ద ఎత్తున రూపాంతరం చెంది కేసీఆర్ ప్రభుత్వం గద్దె దిగేంతవరకు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు లు ఎండి.సయ్యద్, ఎస్ఎఫ్ఐ అచ్చంపేట తాలుకా అధ్యక్షులు పి.అఖిల్, అంగ న్వాడీ అచ్చంపేట ప్రాజెక్టు అధ్యక్షురాలు పద్మ, ఉద్యోగులు చంద్రకళ, భారతి, గంగమ్మ, కవిత, ఖుషీరా, సంతోషి, జ్యోతి పాల్గొన్నారు.





తెలకపల్లి : అంగన్వాడీ ఉద్యోగుల హక్కులను సాధించడంలో రాజీలేని పోరాటాలు చేస్తామని అంగన్వాడి సంఘం ప్రాజెక్టు కార్యదర్శి డి.చంద్రకళ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి ఉద్యోగులు చేపట్టిన నిరసన సమ్మె గురువారం నాలుగో రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు తహసిల్దార్ కార్యాలయం ముందు ఒంటి కాలుపై నిరసన తెలిపారు. దీక్షలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోపాసు లక్ష్మణ్, అరుణ, హబీబా, సువర్ణ, శ్రీలత, భాగ్య సులోచన, విద్యావతి, సరస్వతి, అక్కరి పాల్గొన్నారు.



బల్మూరు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజుల నుంచి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని అంగన్వాడీలను పర్మినెంట్ చేయాలని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యల్.దేశ్యా నాయక్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయాన్ని ముట్టడి చేశారు. అనంతరం బీఎస్పీ అచ్చంపేట అసెంబ్లీ ఇంచార్జ్ మోత్కూరి నాగార్జున తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకర్ నాయక్, అంగన్వాడి యూనియన్ నాయకులు జయప్రద, భారతి, లీలావతి, సృజన, మంజుల, శాంతమ్మ, పద్మ, పోచమ్మ, భాగ్యమ్మ, స్వప్న, వసంత, భాగ్యలక్ష్మి, అచ్చంపేట అసెంబ్లీ అధ్యక్షులు గుద్దటి మల్లయ్య ఉపాధ్యక్షులు పానుగంటి ఈశ్వర్, కార్యదర్శి రమేష్ సాహెబ్, బల్మూర్ అధ్యక్షులు గుద్దటి కృష్ణ, లింగాల మండల అధ్యక్షులు కావేటి నాగరాజు, బల్మూరు మండల ఉపాధ్యక్షుడు తాండ్ర పరమేష్, ప్యారం లింగస్వామి, జయరాములు, సందీప్, నరేందర్ పాల్గొన్నారు.

కోడేరు : అంగన్వాడీ ఉద్యోగులకు సరైన న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభు త్వం తక్షణమే స్పందించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.నరసింహ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నాల్గవరోజు నిర్వహిస్తున్న సమ్మె ర్యాలీ కార్యక్ర మంలో వారు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడీల నిరసనకు మద్దతుగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. అంగన్వాడీ వర్కర్లకు సరైన న్యా యం చేసే వరకు నిరసన కొనసాగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం అంగ న్వాడి వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

తిమ్మాజిపేట : అంగన్వాడీలకు ఈఎస్ఐ, పెన్షన్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నాల్గవ రోజు మండల కేంద్రంలో గురువారం అంగన్వాడీలు మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీల నాయకురాలు శారద, సువర్ణ పద్మ, సునీత, రాజేశ్వరి, సరిత, అలివేలు, నాగలక్ష్మి, గౌరమ్మ నిర్మల, మణెమ్మ సత్యమ్మ పాల్గొన్నారు.

కల్వకుర్తి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేపట్టిన అంగన్వాడీ ఉద్యోగులు గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం దీక్ష శిబిరం నుండి సీడీపీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించిన ఉద్యోగులు సీడీపీఓకు వినతిపత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్య క్షులు ఆంజనేయులు, అంగ న్వాడీలు పాల్గొన్నారు.

వంగూరు : అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్య క్షులు చింత ఆంజనేయులు, ఉపాధ్యక్షులు బండపల్లి బాల స్వామి అన్నారు. గురువారం నిర్వహించిన 4వ రోజు సమ్మెలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బండపల్లి శివరాములు, అంగన్వాడీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షురాలు అనసూయ, మండల ప్రధాన కార్యదర్శి శిరీష, నిర్మల, సుచరిత, లక్ష్మమ్మ అలివేల, ఉమా రాణి, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి
- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డికి గద్వాల మున్సిపల్ కార్మికులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టి పట్టణాలను శుభ్రపరచే కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య దోరణీ వీడాలన్నారు. కరోనా కాలంలో ప్రజల కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేశారని అన్నారు. అలాంటి కార్మికులను పర్మినెంట్ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సఫాయీ అన్నకు సలాం అంటూ వారికి శాలువాలతో సన్మానాలు చేస్తూ పారిశుధ్య కార్మికులకాళ్ళు కడుగుతూ పొగడ్తలతో ముంచేస్తున్నారు తప్పా వారి జీవితాల్లో మౌలిక మార్పుల కోసం విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని,రెండవ పీఆర్సీ కమిషన్ సిఫారసు చేయబోయే ఐఆర్ (మధ్యంతర భృతి)ని మున్సిపల్ కాంటాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు ఇవ్వాలని, కేటగిరిలవారీగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్నట్లుగా మున్సిపల్ కార్మికులకు తెలంగాణలో కూడా రూ. 21000/ల వేతనాన్ని చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలను కార్మికుల ఖాతాలో జమ చేయా లని అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్ , సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గట్టన్న గద్వాల మునిసిపల్ కమిటీ అధ్యక్షులు ఎం. రాజేష్, ప్రధాన కార్య దర్శి ఆటోనరసింహులు, యూనియన్ నాయకులు శ్రీనివాసులు, మౌల, సుధాకర్, ఆటోపర్ష బాలరాజు,దవులమ్మ జయమ్మ, తిరుపతమ్మ, సీతమ్మలు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ విగ్రహాన్ని.. ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని గద్వాల పట్టణంలో ఏర్పాటు చేయాలని పద్మశాలి సంఘం జిల్లా కన్వీనర్ కోట నరసింహులు ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ నీ కలిసి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా 27న ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని గత కొన్ని యేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేస్తున్నదని, ఈ కార్యక్రమాన్ని పద్మశాలి సమాజం చేనేత కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ సంబారి శ్రీమన్నారాయణ తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ, గద్వాల చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు చిన్ని నాగరాజు , కార్యదర్శి పగడాకుల శంకర్ , పద్మశాలి యువజన సంఘం మాజీ సహాయ కార్యదర్శి ఏర్వ రామన్న, పగుడాకుల పాండు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు ప్రారంభం



గట్టు : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు.. ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్ట బద్దత కల్పించాలని, బీజేపీ మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రిలే దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలను జోగులాంబ గద్వాల్ జిల్లా ఇంచార్జి గూట విజయ్ మాదిగ ప్రారంభించారు. దీక్షలో గట్టు మండల అధ్యక్షులు బల్గెర యేసన్న ఆధ్వర్యంలో జరుతున్నాయి ఇందులో సీనియర్ నాయకులు ముక్కెరన్న, ఇమ్మనీయల్,తిమ్మన్న, అయిజ మండలం ఆంజనేయులు, నాగరాజు, మనపాడు మండలం జయరాజు, శీను బలిగేర మాజీ సర్పంచ్ సామేలు, నర్సింహులు, రాజు, ఏలీయా మండలంలోని దండోరా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ సీడీ వ్యాధిగ్రస్తులను గుర్తించాలి : డీఎంహెచ్ఓ

– 'ఆయుష్మాన్ భవ' పై ఆశాలకు శిక్షణ



వనపర్తి : వనపర్తి జిల్లా పరిధిలోని నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్ సీడీ) వ్యాధిగ్రస్తులను గుర్తించాలని వనపర్తి జిల్లా వైద్యశాఖ అధికారి రవిశంకర్ ఆశా కార్యకర్తలకు సూచించారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్వో రవిశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజ మార్పులో భాగంగా ఆహార పరిస్థితులు, జీవన ప్రమాణాలు మారాయని తెలిపారు. 30 సంవత్సరాల కంటే ఎక్కువ వయసు పైబడిన వారిలో నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ (ఎన్ సి డి) వస్తున్నా వారిలో బీపీ, డయాబెటిస్, క్యాన్సర్ వంటి లక్షణాలను ఎక్కువగా కనిపిస్తున్నాయని, అలాంటి వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిస్టర్ చేయించాలన్నారు. ఆ తర్వాత జిల్లా కేంద్రానికి సమాచారం అందించి, వారికి పూర్తిస్థాయిలో వైద్య నిర్ధారణ పరీక్షలు చేయించాలన్నారు. లక్షణాలున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సహాయాన్ని అందించడం, చికిత్సపరమైన రెఫర్ చేయడం వంటి చర్యలు చేపట్టాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. జన్యు సంబంధపరమైన వ్యాధులు గుర్తించాలన్నారు. చిన్నపిల్లల్లో రక్తహీనత ఇన్ఫెక్షన్స్, విటమిన్స్ లోపం వంటి సమస్యలను అధిగమించేందుకు తగిన సూచనలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాస్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్రరావు, సి హెచ్ఓ మనెమ్మ, ట్రైనింగ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

చెక్కుల అందజేత



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురు వారం గద్వాల మండలం పరిధిలోని కొండపల్లి గ్రామానికి సంబం ధించిన మొదటి విడత లోని బిసి కుల వృత్తులకు రూ.లక్ష ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ లు విజయ్, రాజారెడ్డి జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, గద్వాల మండలం రైతు బంధు సమితి అధ్యక్షుడు గోపిరెడ్డి, ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దివాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి , సోమేశ్వర్ రెడ్డి, గట్టు మండలం పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో వినాయక నిమజ్జనం , తెలంగాణా జాతీయ సమైక్యత దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం నూతన సమీకృత కార్యాలయ సమావేశం హాల్‌లో జిల్లా ఎస్పీ, జిల్లా అదనపు కలెక్టర్ లు చీర్ల శ్రీనివాస్, అపూర్వ్ చౌహాన్ ల తో కలిసి గణేష్ నిమజ్జనం , జాతీయ సమైక్యత దినోత్సవ ఏర్పాట్లు పై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించుకునేలా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. నిమజ్జనం చేసే ప్రాంతాలలో బ్యారికేడింగ్, లైటింగ్, క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. విగ్రహాల తరలింపు మార్గాలలో పైన వైర్లు, చెట్లు అడ్డు రాకుండా తొలగించాలని, వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సంబంధిత శాఖ అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. నిమజ్జనం వద్ద తాగునీటితో పాటు, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారికి సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నిమజ్జనం వద్ద గజ ఈతగాళ్లను అందు బాటులో ఉంచాలని సంబందిత అధికారికి సూచించారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేలా ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ నిమజ్జనం వద్ద ఫైర్ డిపార్ట్మెంట్, మెడికల్ డిపా ర్ట్మెంట్ అన్ని ఏర్పాట్లు చేయాలనీ సూచించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహించుకుని రెవెన్యూ ,పోలీస్, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ శాఖలు సమన్వయంతో ఎలాంటి సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎస్పీ సృజన మాట్లాడుతూ, మండపాల వద్ద, నిమజ్జనం వద్ద కట్టుది ట్టమైన భద్రత ఏర్పాట్లను చేస్తున్నామన్నారు.జిల్లాలో శాంతి భద్రతల సమస్యలు లేవని, అవాంచనీయ సంఘట నలు చోటుచేసుకోకుండా ఎక్కువ మంది పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నవరాత్రులలో భాగంగా శబ్ద కాలుష్యం లేకుండా చూడాలన్నారు. నిమజ్జనం వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, మతప రమైన సమ స్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈనెల 17 న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిం చాలని కలెక్టర్ అన్నారు. ఇందులో భాగంగా ఐ డీ ఓ సీ కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు జాతీయ జెండాను ముఖ్య అతిథి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొనాలని సూచించారు. కార్యక్ర మానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని, తాగునీరు, పారిశుద్ధ్యంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చాలని తెలిపారు. ప్రోటోకాల్ ప్రకాంం సీటింగ్ ఏర్పాట్లు చేయాలనీ , టీ, స్నా క్స్ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. సమావేశంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పతాకావిష్కరణ ఏర్పాట్ల పరిశీలన ..

జిల్లా లో 17 న జరిగే జాతీయ సమైక్యత పతాకావిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లు ను గురువారం కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. జిల్లాలో జాతీయ సమైక్యత వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు జిల్లా నూతన సమీకృత కార్యాలయ ఆవరణలో ఏర్పాట్లును జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. 17 న ఉదయం 9. 00 గంటలకు ఐ డీ ఓ సీ కార్యాలయ ఆవరణలో పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుందని, జిల్లా కు టీ. పద్మా రావు, డిప్యూటీ స్పీకర్ ముఖ్య అతిథిగా వస్తునారని తెలిపారు. ఇంతకు ముందు చేసిన విదంగానే డయాస్, మైక్ వీఐపీ గ్యాలరి , ప్రెస్ గ్యాలరి ,సీటింగ్, త్రాగునీరు, స్నాక్స్, సాంస్కృతిక కార్యక్రమాలు , జాతీయ సమైక్యత దినోత్సవ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ చీర్ల శ్రీని వాస్, ఈ ఈ ప్రగతి , డీ ఎస్ ఓ రేవతి, ఏ ఓ భద్రప్ప, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్



పెద్దకొత్తపల్లి : అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర అంగన్వాడీల నిరావధిక సమ్మె గురువారం నాటికి4వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ నాయకులు, అంగన్వాడీ వర్కర్లు కలిసి సమ్మె శిబిరం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్ల సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం అధికారుల తో ఒత్తిడి చేస్తుందని , తమ హక్కుల కోసం సమ్మె చేయడం ప్రజాస్వామ్యంలో కార్మికుల హక్కు అని అన్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడేది లేదని, అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తాని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని , రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని , సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యువిటీ చెల్లించాలని,



పనిభారం తగ్గించాలని, సుదీర్ఘకాలంగా అంగన్వాడీలు పోరాటం నిర్వహిస్తున్న ప్రభుత్వం తాత్కాలికంగా కొద్ది మేర వేతనాలు పెంచి రిటర్మెంట్ బెనిఫిట్స్ తూతూ మంత్రంగా చెల్లించడం అంగన్వాడీలను మోసం చేయడమేనని విమర్శించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం 100శాతం నిధులు కేటాయిస్తే ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కేవలం 60శాతం నిధులను కేటాయిస్తూ మొత్తం అంగన్వాడీ వ్యవస్థను విచ్చిన్నం చేసిందని అన్నారు . ఇప్పటికైనా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు . సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి దశరథం. జిల్లా నాయకులు శంకర్ , అంగన్వాడీ ప్రాజెక్టు నాయకురాలు నిర్మల, మండల అంగన్వాడీ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు సాయి లీల, జ్యోతి, సులోచన గీత మాధవి, కృష్ణవేణి చంద్రకళ భారతి జ్యోతిలక్ష్మి అంజనమ్మ కాజవి రేవతి, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతోనే బంగారు పంటలు

- కృషి విజ్ఞాన కేంద్రం విద్యార్థినులు



ఊరుకొండ : వ్యవసాయ పొలాల్లో పంటలు సాగు చేసే ముందు రైతన్నలు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని.. భూసార పరీక్షల ద్వారానే బంగారు పంటలు పండుతాయి అని కృషి విజ్ఞాన కేంద్రం విద్యార్థినులు అన్నారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని గుడిగానిపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం వారి ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ పొలంలో ఆరోగ్యకరమైన పంట పండాలంటే ఆ నేల కూడా సారావంతంగా ఉండాల్సిందే అని కృషి విజ్ఞాన కేంద్రం పాలెం రావేప్ విద్యార్థినులు తెలిపారు. భూసారాన్ని పెంచాలంటే ముందు పరీక్షలు చేయాల్సిందే. భూమిలో మూలకాల శాతం పూర్తిగ పరీక్షిస్తే కాని తెలియదు వివరించారు. నేల శాంపిల్ తీసుకొని పోషకాలు, ఉదజని, లవణ సుచికా, సూక్ష్మ పోషకాలు వంటివి తెల్సుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ సమాచారంతో ఏ నేలలో ఎలాంటి పంటలు పం డిచెందుకు అనుకులం, ఏలాంటి ఎరువులు ఎంత మేరకు ఉపయోగించాలి అని వివరాలు తెలు సుకోవచ్చు అని అన్నారు. రైతులు ఈ ప ద్ధతులను ఉపయోగించి పోషకాలు పెంచ'డంతో పాటు నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుతూ మంచి ఫలితాలను అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో రావెప్ విద్యార్థినిలు అమూల్య, అశ్విని శెట్టి, అశ్వియ సభ, చందన, హరీష్, రైతులు డక్కల రాములు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు.. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

- టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు



పెద్దకొత్తపల్లి : పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించిన తర్వాత ప్రారంభం చేయాలని టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకనొకే అధికారం ఏ ప్రభుత్వానికి లేదని, ఇది అప్రజాస్వామికమనిఅన్నారు. గురువారం మండల పరిధిలోని ముష్టిపల్లి శివారులో ఉన్న చింతలపల్లి జగదీశ్వర్ రావు ఫామ్ హౌస్ కి వెళ్లి స్థానిక పోలీసులు గృహనిర్బంధం చేశారు.ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ కార్యకర్తలు ఫామ్ హౌస్ చేరుకోవడంతో అక్కడి నుంచి తాడూర్ పోలీస్ స్టేషన్కు తరలించారు.

కాంగ్రెస్ నాయకుల రాస్తారోకో ..

పాలమూరు - రంగారెడ్డి నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని అడగడం ఇచ్చిన తర్వాతే ప్రారంభించాలని టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర రావు పిలుపునివ్వడం నేరమా అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్ రావును గృహనిర్బంధం చేయడమేకాక తాడూరు పోలీస్ స్టేషన్ తరలించడం నేరమని ఆయనను వెంటనే విడుదల చేయాలని మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అర గంట సేపు రాస్తారోకో జరగడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. పోలీసులు రంగంలోకి దిగి కాంగ్రెస్ కార్యకర్తలను పోలీస్ స్టేషన్కు తరలిస్తామనగా తామే పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వస్తామని రాలీగా బయలుదేరారు. వారిని పోలీసులు అరెస్టు చేశారు.





ప్రభుత్వంపై తిరగబడదాం...

- కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ చైర్ పర్సన్

గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామంలో గురుపద నాయుడు, కురువ రమేష్, వసంత అధ్వర్యంలో ఏర్పాటు చేసిన తిరగబడదాం - తరిమికోడదాం , కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ చైర్ పర్సన్ సరిత హాజరై కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ గద్వాల ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, గతంలో ఇక్కడ ఒకే కుటుంబానికి చెందిన నాయకుల పాలనలో గట్టు మండలానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. అభివృద్ధికి బాటలు వేయాల్సిన నాయకులు ముచ్చోనిపల్లి రిజర్వాయర్ పేరుతో అత్త ప్రారంభించి కమీషన్ పేరుతో పెండింగ్‌లో ఉంచిందని, బీఆర్ఎస్ అధికారంలో అల్లుడు కమీషన్ ల కోసం, ఎన్నికలలో ఓట్ల కోసం మళ్లీ ప్రారంభించి రాజకీయం చేస్తున్నారే తప్పా గట్టు మండల అభివృద్ధికి కృషి చేయలేదని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కర్ణాటక సమీప పట్టణమైన గట్టు ప్రాంత అభివృద్ధి కోసం పని చేయడానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ముందుండి పని చేస్తానని అన్నారు.... తొమ్మిదిన్నర సంవత్సరాల ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, ఆ పార్టీలను తరిమికొట్టె సమయం ఆసమానమైనదని తెలపడానికే మన నాయకుడు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తిరగబడదాం.. తరిమికోడదాం కార్యక్రమానికి పిలుపునిచ్చారని పేర్కొన్నారు. గద్వాల ప్రజలు చైతన్యవంతులని ఈసారి తప్పకుండా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గట్టు సత్యనారాయణ, వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, గట్టు కృష్ణమూర్తి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అమరావాయి కృష్ణారెడ్డి, గౌస్, మా భాషా, మాచర్ల లక్ష్మణ్,మొద్దు రమేష్, నైబాయి రమేష్, మేకల హన్మంతు, శణుముఖి,తిమ్మప్ప, ఆయా గ్రామాల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జయభేరి సభ విజయవంతం చేయండి

- జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

17 న తుక్కుగూడ లో జరిగే సోనియా గాంధీ విజయభేరీ భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులు పిలుపునిచ్చారు. గద్వాల జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ లో గురువారం జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విజయభేరీ సన్నాహక సమావేశానికి ఏఐసీసీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అబ్జర్వర్ పీవీ మోహన్ ముఖ్య అతిథి గా హాజరై సోనియా గాంధీ విజయభేరీ భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గద్వాల నియోజకవర్గం నుంచి విజయభేరీ సభకు 10,000 మంది కార్యకర్తలను తరలించాలని మోహన్ కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి డా.కురువ విజయ్ కుమార్ తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ సభ్యులు మరియు తిరగబడతాం-తరిమికొడతాం గద్వాల నియోజకవర్గం కో-ఆర్డినటర్ గారు మాట్లాడుతూ నభూతో నాభవిష్యత్తు అనే విదంగా విజయభేరీ భారీ భోహిరంగ సభ విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని 100 రోజులలో కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది అని కార్యకర్తలు ఎవరు అధైర్య పడకండి అని ఇక్కడ ఎన్ని గ్రూపులు ఉన్న గద్వాల కోటపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గం సభ కో-ఆర్డినటర్ సత్యా రెడ్డి,జడ్పీ చైర్మన్ సరితా తిరుపతయ్య, పీసీసీ సభ్యులు శంకర్,తిరగబడతాం-తరిమికొడతాం గద్వాల నియోజకవర్గం కో-ఆర్డినటర్లు వీరు బాబు,బల్గెరా నారాయణ రెడ్డి,%చీూఖక్మీ% జిల్లా అధ్యక్షులు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ గద్వాల తాలూకా అద్యక్షుడు దినేష్,టౌన్ కాంగ్రెస్ అద్యక్షుడు ఇషాక్,జమాల్, నల్లా రెడ్డి,ఆనంద్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,అన్ని మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

మోటర్ అపహరణ

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలం పరిధిలో జప్తిసధగోడు గ్రామానికి చెందిన దుడ్డు శ్రీను తండ్రి తిరుపతయ్య గత 26 తారీకున తన వ్యవసాయ మోటరు కేఎల్ఐ కాల్వ ద్వారా పత్తి పంటకు సాగునీ రందిస్తున్నారు. మరుసటి రోజు వ్యవసాయ మోటారు, కేబుల్ వైర్ కనిపించకపోవడం పట్ల ఆందోళనకు గురైన రైతు చుట్టుపక్కల రైతులను అడిగిన ఆచూకి లభించలేదు. దీంతో మోటర్ అపహరణకు గురైందని ఆయన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వాటి విలువ రూ.15 వేలు ఉంటుందని దుడ్డు శ్రీను తెలిపారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు.

ముగిసిన తెలుగు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ

ఊట్కూర్ : మండలకేంద్రంలో మౌలిక భాషా గణిత సామర్థ్యాల 2.0 శిక్షణ ఉపాధ్యాయుల రెండు రోజుల తెలుగు శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది.ఈ కార్యక్రమానికి తెలుగు రిసోర్స్ పర్సన్ లుగా లక్ష్మణ్ ,వెంకటేశ్ వ్యవహరించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిశీలకుడుగా డీఆర్పీ శ్రీకాంత్ ,భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. పాఠశాలలకు ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్స్ వర్కు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం గత సంవత్సరంలో 2022 - 23 విద్యా సంవత్సరంలో తొలిమెట్టు కార్యక్రమంతో ప్రాథమిక పాఠశా లలో అమలుపరచుకున్న దానికి కొనసాగింపుగా ప్రస్తుత విద్యా సంవత్సరం 140 రోజులు అనగా 28 వారాలను తప్పనిసరిగా బోధనా దినాలను గుర్తించి విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాల నుంచి తరగతి వారీగా అభ్యాసన ఫలితాల సాధన కోసం కృషి చేయడం కోసం ఉపాధ్యాయులకు ఈ శిక్షణ కార్యక్రమం ఉందని, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణలో మండలంలోని ప్రతి పాఠశాల నుంచి ప్రధానోపాధ్యాయులు, ఇద్దరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 5
నారాయణపేట
శుక్రవారం 15 సెప్టెంబర్ 2023

జాతీయ సమైక్యత దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష



నారాయణపేట టౌన్ : కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జిల్లా స్థాయి అధికారులతో గురువారం తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం కార్యక్రమానికి జెండాను ఆవిష్కరించడానికి రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ వాకిటి సునీత హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్యేలు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రామచందర్, డీఎస్పీ సత్యనారాయణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : రాబోయే వినాయక చవితి పండుగ, మిలాద్ ఉన్ నబీ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టరేట్ కోయశ్రీ అన్నారు. గురువారం కలెక్టర్ సమావేశ మందిరంలో పీస్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతియుతంగా పండుగను నిర్వహించి గంగా జమున తహసీబ్‌ని పునర్నటించాలని అన్నారు. ప్రతి మండపాల్లో నిర్వాహకులు కచ్చితంగా పోలీ సులు నిర్ణయించిన నియమాలను కచ్చితంగా పాటిం చాల న్నారు. గణేష్ మండపంలో నిర్వాహకులు విద్యుత్ దీపాలు, ప్రమిదలు తదితర వాటిని అస్తమానం పరీక్షిస్తూ ఉండాలని అన్నారు. ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి మండప నిర్వాహకులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు కోరారు. ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ పికెటింగ్ నిర్వహించడం జరుగుతుదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మయంక్ మిత్తల్, అశోక్ కుమార్, డీఎస్పీ సత్యనారాయణ, వెంకటేశ్వర్రావు , సీఐ శ్రీకాంత్ రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు సుదర్శన్ రెడ్డి, మతపెద్దలు, అయా కమిటీల సభ్యులు , ఉత్సవ కమిటీ సభ్యులు, వీహెచ్పీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

బార్డర్ల వద్ద భద్రత ఏర్పాట్లు చేయాలి ..

సాధరణ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో బార్డర్‌ల దగ్గర పటిష్ఠమైన భద్రతను ఏర్పాటు చేయాలని గురువారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఇంటలిజెన్స్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 7 చెక్పోస్ట్‌లు ఏర్పా టు చేయాలని, అందులో ఒక్కటి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ లను పటిష్టం చేయాలన్నారు. గత ఎన్నికలను దృష్టి లో ఉంచుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నిక ల సమయంలో లిక్కర్ పై దృష్టి సారించి అక్రమ రవాణాకు చెక్ పెట్టాలన్నారు. ఓటర్‌లకు ప్రలోభాలకు గురి కాకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్, అశోక్ కుమార్, ఇన్కమ్ టెక్స్ అధికారి రవి, ఆర్ టీ ఓ వీరాస్వామి, డీఎస్పీ సత్యనారాయణ, నారాయణ్ రావు, కలెక్టర్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలను.. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్రామరెడ్డి



కోస్గి : కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్న తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లను ఉద్యోగులుగా గుర్తించి పనికి తగ్గ వేతనాన్ని అందించాలని , రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలకు పెంచాలని నారాయణపేట జిల్లా సీపీఐ(ఎం) కార్యదర్శి వెంకట్రామరెడ్డి అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ అందించాలని, ప్రమాద బీమా ఐదు లక్షలకు పెంచాలని, ఎస్ ఎస్ సీ అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ కల్పించాలని, సీనియారిటీ ఆధారంగా వేతనంలో వ్యత్యాసం, ఇంక్రిమెంటు ఉండాలని డిమాండ్ చేశారు. బీ ఎల్ ఓ డ్యూటీ లను రద్దు చేయాలని, ఐసీడీఎస్ కు బడ్జెట్ను పెంచి, మౌలిక సౌకర్యాలు, పక్కాభవనాలు నిర్మించాలన్నారు. కేంద్రం పెంచిన వేతనంతో పాటు, ఏరియల్సును చెల్లించాలన్నారు. ఆరోగ్యలక్ష్మి,మెనూ చార్జీలను పెంచాలని, ప్రతి సెంటర్కు రెండు సిలిండర్‌లను అందించాలని కోరారు. ఆసరా, కళ్యాణ లక్ష్మి, పలు సంక్షేమ పథకాలను అమలు చేయాలని, హెల్త్ కార్డులు , మెడికల్ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఉన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

- మద్దతు తెలిపిన సీఐటీయూ నాయకులు



నారాయణపేటటౌన్: నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో అంగన్వాడీలు గురువారం సమ్మెను కొనసాగించారు. ఈ సమ్మెకు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి, మండల కార్యదర్శి జోషి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె న్యాయమైందని వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అంగన్వాడీలకు ప్రభుత్వ విద్యాశాఖలో ఉన్న సెలవులు ఇవ్వాలన్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా అంగన్వాడీల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. మూసి ఉన్న అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వ అధికారులు తాళాలు పగలగొట్టడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం అంగన్వాడీలతో చర్చలు నిర్వహించకుంటే రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు ప్రగతి భవనం ముట్టడించనున్నట్లు హెచ్చరించారు.

భిన్నత్వంలో ఏకాత్వం



ఊట్కూర్ : భిన్నత్వంలో ఏకాత్వం అని నిడుగుర్తి గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, హిందీ భాష ఉపాధ్యాయురాలు సునీత అన్నారు. గురువారం మండలంలోని నిడుగుర్తి గ్రామంలోని ఎంపీ యూపీ ఎస్ పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి , హిందీ భాష ఉపాధ్యాయులు సునీత మాట్లాడుతూ దేశంలోని అనేక రాష్ట్రాల్లో ప్రాంతాలు వివిధ భాషలు ఆచరణ వివరాలు ఉన్నప్పటికీ దేశం అంతటిని ఏకం చేసే ఉద్దేశంతో దేశంలో అత్యధిక మంది మాట్లాడే హిందీని జాతీయ భాషగా గుర్తించడం జరిగిందన్నారు. మనం మన మాతృభాషలో విద్యాభ్యాసం కొనసాగిస్తూనే దేశ భాషలో కూడా నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ధరించి వేషాధారణలతో రావడం అక్కడి ప్రజలు మాట్లాడే భాషలు సంభాషించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే హిందీ భాష ప్రాముఖ్యత తెలిసేలా ప్రత్యేక డ్యాన్సులు చేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పద్మ సునీత వెంకటప్ప సుజాత సలాం తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

- జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి



ఊట్కూర్ : ఉపాధ్యాయులకు వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని పీఆర్టీయూ జిల్లా గౌరవాధ్యక్షులు లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం ఊట్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మొగ్దుంపూర్, ఏర్గట్ పల్లి, నిడుగుర్తి గ్రామ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన హక్కుల కోసం ఉపాధ్యాయులకు నీడలా వెన్నంటి ఉండి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేసే సంఘం పీఆర్టీయూ అన్నారు. ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల సమస్యలను తెలియజేస్తూ పరిష్కార ఫలాలను ఉపాధ్యాయులకు అందిస్తున్న సంఘం నాటికైన, నేటికైన ఒక పీఆర్టీయూ సంఘం మాత్రమేనని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మధ్యంతర భృతి చెల్లించాలని, అలాగే పెండిగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్స్ ను చెల్లించి ఉద్యోగుల భారని తగించలని, పీఆర్సీపైన కూడా వెంటనే కమిషన్ నియమించి సాధ్యమైనంత త్వరగా నివేదిక తెచ్చుకొని అమలుపరచాలన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, శేఖర్‌రెడ్డి, వెంకటప్ప, సలాం, లియాఖత్ పాల్గొన్నారు.

సీఎం సభను జయప్రదం చేయండి

మాగనూరు : మండలంలో వివిధ గ్రామాలకు సంబంధించిన బీఆర్ఎస్ కార్యకర్తలు 16న శనివారం ఉదయం 11:00 గంటలకు కొల్లాపూర్ నియోజకవర్గం పాలమూర్ -రంగారెడ్డి ప్రాజెక్టు పంపులను ప్రారంభించడానికి నార్లపూర్‌కు విచేయుచున్నా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేకర్ రావు వస్తున్న ట్లు మాగనూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కే.ఎల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి బహిరంగ సభకు మాగనూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివెళ్లాలని కోరారు. మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండంలో ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మాగనూర్ మండల కేంద్రం నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా

- మన ఊరు - మన ఎమ్మెల్యే కార్యక్రమంలో గడప గడపకు ఎమ్మెల్యే



కోస్గి : గ్రామీణ ప్రాంతంలోని ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పెట్టుకొని పనిచేస్తున్నట్లు కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చంద్రవంచ గ్రామంలో మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 16న కల్వకుర్తిలో జరిగే కేసీఆర్ సభకు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున రైతులను బస్సులలో తరలించి సాగునీటి ఆవశ్యకతపై వివరించనున్నామని పేర్కొన్నారు. పాలమూరు - ఎత్తిపోతల పథకం ద్వారా కొడంగల్ నియోజకవర్గంలోని 1,49,000 ఎకరాలకు సాగు నీరు అందనున్నదని అన్నారు. కాలువలను లింక్ చేసి 400 చెరువులు,కుంటలను నింపనున్నామన్నారు. అంతకుముందు గ్రామంలో గడపగడపకు పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాడుబడ్డ ఇండ్లు, ఇళ్ల మధ్యల పెంట కుప్పలు వెంటనే తొలగించాలని, బావులపై పైకప్పులు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కు మరమ్మతులు చేయాలని ప్రతి వార్డులో ప్రతి ఇంటికి నీరు అందించాలని, పైపులైన్ కు గేట్ వాల్వ్ ఏర్పాటు చేయాలని, వారానికి ఒక సారి మంచినీటి ట్యాంకు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు.సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, పరిశీలించారు, అంగన్వాడీ స్కూల్ , స్కూల్‌లో అదనపు గదులు, వంట రూమ్‌లపై సిబ్బంది, అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, జెడ్పీటీసీ ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ మధుకర్ రావు, వైస్ ఎంపీపీ సాయిలు, పీఏసీఎస్ చైర్మన్ భీంరెడ్డి, ఎంపీడీవో కాళప్ప, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సునీత, మున్సిపాలిటీ అధ్యక్షులు మేకల రాజేష్, వెంకట్ నర్సింహులు, ప్రశాంత్, రాములు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

క్రిష్ణా : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఛలో హైదరాబాద్‌కు బయలుదేరారు. గురువారం మండలంలోని ఆ యా పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ దగ్గర జరిగే మహాధర్నా కార్యక్రమానికి బయలుదేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ గత తొమ్మిది నెలల నుంచి మధ్యాహ్నం భోజన కార్మికుల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన 2వేల వేతనం 14 నేలలు అయిన ఇవ్వలేదని , పెంచిన వేతనాన్ని ,పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, కోడిగుడ్లను ప్రభుత్వమే సప్లై చేయాలని, ఐదు జతల కాటన్ దుస్తుల యూనిఫామ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీ దేవమ్మ గంగమ్మ శంకరమ్మ, సరస్వతి, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లుగా నమోదు చేసుకోండి : తహసీల్దార్





క్రిష్ణా : 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ దయాకర్ రెడ్డి సూచించారు. గురువారం మండల కేంద్రంలో మహిళా సంఘం సభ్యులకు ఓటర్ నమోదు చైతన్య కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని , ఓటర్ కార్డు ఉండి ఏదైనా తప్పులు ఉంటే మార్పులు, చేర్పులు తమ గ్రామ బీఎల్వోలను కలిసి దరఖాస్తు చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో యశోదమ్మ, గ్రామ కార్యదర్శి రాములు, గ్రామ సంఘ సభ్యులు లక్ష్మిభాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదుపై అవగాహన ..

ఊట్కూర్ : మండలంలోని ఓబ్లాపూర్ , ఊట్కూర్ గ్రామాలలో గురువారం ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలని అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఆయా కార్యక్రమాలలో తహసీల్దార్ సతీష్ కుమార్ , ఎంపీడీవో రమేష్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచ్ సూర్య ప్రకాశ్‌రెడ్డి, శంకరమ్మ , కో ఆప్షన్ నెంబర్ సబ్బు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వైద్యశాఖ సిబ్బంది,బీఎల్ ఓలు, అంగన్వాడీ టీచర్స్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివాస్



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్ హైస్కూల్ లో గురువారం ఘనంగా హిందీ దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి హిందీ టీచర్లు రేణుక, శశికళ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ,ప్రిన్సిపాల్ పీ. ఉమా మనోహర్ గౌడ్ మాట్లాడుతూ జాతీయ భాషగా హిందీ భాషను 14 సెప్టెంబర్ న జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. హిందీ భాష ప్రత్యేకతను ప్రాముఖ్యతను విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. అనంతరం 10వ.తరగతి విద్యార్థినులు హిందీ భాష విశిష్టతను నృత్య రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏడీ, సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలి

- దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలం కొల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత వడెప్ప కుటుంబానికి గ్రామ శివారు సర్వే నంబర్ 647 లో రెండెకరాల 18 గుంటలలో రైస్ మిల్లు వేసుకునుటకు అన్ని అనుమతులు ఉన్నాయని దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అట్టి రైసు మిల్ వేసుకునుటకు లోన్ మంజూరు చేసింది. ఆ భూమికి మండల సర్వేయర్ రిపోర్టు పొంది ఉన్నప్పటికీ ఏడీ ద్వారా రిపోర్టు తీసుకోవలసి ఉంది. అట్టి రిపోర్టు కోసం దాదాపు 4 నెలల నుంచి భూమిని సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వమని వడెప్ప కుటుంబం విజ్ఞప్తి చేశారని పేర్కొన్నారు. రైస్ మిల్ వేసుకోవడంను జీర్ణించుకోలేని అగ్రకుల భావజాలపరులు అడ్డంకులను కలిగిస్తున్నారు. గతంలో కక్షిదారులైన అగ్రకుల భావజాలపరులు వచ్చిన సందర్భంలో ఏడీ సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వకుండగా వెళ్లారు. రిపోర్ట్ ఇవ్వమని రెండు నెలల నుంచి ఆఫీసు చుట్టూ వడెప్ప కుటుంబం తిరుగుతున్నప్పటికీ ఏడీ, సర్వేయర్ పట్టించుకోవడం లేదని, అగ్రకులాల వారు రిపోర్ట్ ఇవ్వద్దంటున్నారు అంటూ మాట్లాడడం దళిత ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. రెండు నెలల క్రితం కక్షిదారులతో కలిసి వచ్చి భూమిని కొలిచిన ఏడీ, సర్వేయర్‌కు అప్పుడు లేని కోర్టు కేసు ఇప్పుడు ఎక్కడి నుంచి వస్తున్నదో తెలియజేయాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. వడెప్ప భూమిలో రైస్ మిల్ వేసుకునుటకు వెంటనే సర్వే రిపోర్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో సర్వే రిపోర్టు వడెప్ప కుటుంబానికి అందజేయకుంటే ఏడీ, సర్వేయర్ పై చర్యల కోసం ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అంబేద్కర్ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. వెంటనే సమగ్ర విచారణ జరిపి వడెప్పకు నష్టం కలిగించే విధంగా చేస్తున్న ఏడీ, సర్వేయర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డీ. చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు చంటి, కార్యవర్గ సభ్యులు పాండు, ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షులు రమేష్ , అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాధవ్ , బాధితుడు పాల్గొన్నారు.

ఎస్సీ ధ్రువపత్రాలు సాధించేవరకు పోరాడుతాం

- జిల్లా అధ్యక్షులు నాగరాజ్



క్రిష్ణా : మదాసి కురువ, మదారి కురువలకు ఎస్సీ కుల ధ్రువ పత్రం సాధించేవరకు పోరాడుతామని గొర్రెల పెంపకదారుల సహకార సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజ్ అన్నారు. గురువారం కుల ధ్రువీకరణ పత్రాల సాధనకై మక్తల్ పట్టణంలో మదాసి, మదారి కురువలు నిర్వహిస్తున్న రణభేరి కార్యక్రమ వాల్ పోస్టర్లను తంగడిగి, ఐనాపూర్ గ్రామాల్లో ఆవిష్కరించి మాట్లాడారు మెమో నంబర్ 1268 ప్రకారం మాదాసి కురువ మాదరి కులస్తులకు ఎస్సీ ధ్రువ పత్రాలు బేషరతగా జారీ చేసి మంత్రి కేటీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, గొర్ల కాపరులకు రూ.60 వేల ప్రమాద బీమా కల్పించాలని, గొర్రెల పెంపకం కోసం సంఘానికి ప్రభుత్వ భూమి కేటాయించాలని, 45 సంవత్సరాల నిండిన గొర్ల కాపరులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చశారు. ఈ కార్యక్రమంలో గొర్ల సంఘం మండల అధ్యక్షులు మహాలింగ, కున్సి రాజు, మాజీ సర్పంచ్ లింగప్ప, సబ్బు, పూజారి మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

జీవో 69ని చేపట్టి..ఈ ప్రాంతానికి సాగునీరందించాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య



ఊట్కూర్ : జీవో నెంబర్ 69ను చేపట్టి ఈ ప్రాంతానికి సాగు నీరందించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కొండయ్య అన్నారు. గురువారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రశ్నించే ఉద్దేశంతో జలసాధన సమితి ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ రాష్ట్ర నాయకులు , జల సాధన సమితి కన్వీనర్, కో కన్వీనర్ కెంచే శ్రీనివాసులు , నర్సింహ మాట్లాడుతూ నార్లపూర్‌లో పూజ చేసి ఈ ప్రాంతానికి నిరందిస్తమని చెప్పడం విడ్డూరంగా ఉందని, 9 సంవత్సరాలు పూర్తయిన కేవ లం 40శాతం కూడా పూర్తి కానీ పాలమూరు - రంగ రెడ్డి ప్రాజెక్ట్ ప్రాంంభోత్సవంను ఎన్నికల స్టంట్‌లో భాగంగా ప్రారంభోస్తవం చేసేందుకు పూనుకొనడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రాంతానికి మక్తల్ , నారాయణ పేట , కొడంగల్ తాలూకా లోని 10 మండలాలకు తాగు నీరు , సాగునీరు కొరకు నికర జలలుగా 7.10 టీఎంసీ ల నీరు వాడుకొని 69 జీవో ద్వారా ఈ ప్రాం తానికి పూర్తి స్థాయిలో నిరందివ్వాలని తెలిపిన రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తో జీవో 69 ని ప్రక్కన పెట్టడం సరైం ది కాదన్నారు . నది పరివాహక ప్రాం తంగా గుర్తించిన ఈ ప్రాంతానికి కేంద్రం 90శాతం నిధులు రూ.1300 కోట్లు గ్రాంట్‌గా చెల్లించుటకు సిద్ధంగా ఉన్నా ఈ ప్రాంత ఎమ్మెల్యేలు వీటిపై నోరు మెద పడం లేదన్నారు. ఇది దక్షిణ తెలంగాణా ప్రాంతానికి అందులో నారాయణపేట , మక్తల్ , కొడంగల్ ,ప్రాంతానికి తీరని అన్యాయం జరుగు తుందని పేర్కొ న్నారు. 16న జరగబోయే ముఖ్య మంత్రి బహిరంగ సభలో ఈ ప్రాంత ఎమ్మెల్యేలు జీవో 69 ను మాట్లాడించాలని, దానికి కార్యరూపం దాల్చే విధంగా చర్యలు తీసుకోవాలని జల సాధన సమితి డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో బీ కే ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి , డాక్టర్ తిరుపతయ్య ,కల్లూరి నాగప్ప, విజన్ గౌడ్, మంజునాథ్, రాజగౌడ్ , మహేష్ దోరోల్ల క్రిష్ణయ్య, సుదాకర్ రెడ్డి , మహేష్‌గౌడ్, చిన్న నర్సింహులు ,బాలప్ప, నర్సింహులు, పాతిమ, పద్మమ్మ , సంజమ్మ, రమేష్ , మోహన్ , ప్రవీణ్ ,కొంగరి రాములు , వేపూర్ రవి కుమార్ ,భగవాన్ శంకర్ , ప్యాట నారాయణ , మణికంఠ , నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ జీపీగా అప్పిరెడ్డిపల్లి : జెడ్పీ సీఈవో

నారాయణపేటటౌన్ : స్వచ్ఛ సర్వేక్షన్‌గా ఉత్తమ గ్రామపంచాయతీ అప్పిరెడ్డి పల్లెను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జెడ్పీ సీఈవో జ్యోతి అన్నారు. గురువారం హైదరాబాదులో జరిగిన ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుల ప్రధానోత్సవంలో నారాయణపేట మండలంలోని అప్పిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీని ఎంపిక చేసి సర్పంచ్ ప్రభావతి గ్రామపంచాయతీ కార్యదర్శులు భవితకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, డైరెక్టర్ హనుమాన్ రావు, స్పెషల్ కమిషనర్ ప్రదీప్ శెట్టి, ఎస్ బీ ఎం డైరెక్టర్ సురేష్ బాబులు పాల్గొన్నారు. నారాయణపేట జిల్లా నుంచి జెడ్పీ సీఈవో జ్యోతి , ఎంపీడీవో వెంకటేష్ , ఎస్ బీఎం మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

